File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

Estd. 1926 100047 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

సంపుటి: 18 సంచిక: 322 ** హైద్రాబాద్, గురువారం, 9-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

**గోలకొండ పత్రిక చందారేట్లు**

| | |
|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 |
| అర్ధ సంవత్సరానికి | 14-00 |
| మూడు నెలలకు | 7-00 |
| విడిగాపీ | 7 పైసలు |
| ఆదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

## రిపబ్లిక్ డే నాటికి విల్సన్ ఢిల్లీ రాక

లండన్, డిసెంబరు 8

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ 1966 తొలిభాగములో భారతదేశ పర్యటనకు ఆ పిమ్మట మరికొన్ని ఆసియా కామన్వెల్తు దేశాల పర్యటనకు వెళ్ళవచ్చునని బ్రిటిష్ అధికార వర్గాల వారంటున్నారు. అయితే ఇందుకు ఇంకా తేదీలు నిర్ణయం కాలేదు. విల్సన్ ఢిల్లీకి జనవరి నెలాఖరుకు వస్తాడని తెలిసిన అంశంపై విస్మయం వగా బ్రిటిష్ అధికార వర్గాలు పై విధంగా తెలిపాయి. బహుశా రిపబ్లిక్ దినోత్సవాలనాటికి విల్సన్ ఢిల్లీలో ఉండవచ్చునని పాశ్చాత్యవర్గాలద్వారా తెలుస్తున్నది.

## దేశ పునర్నిర్మాణంలో రష్యా, జపాన్, జర్మనీల ఆదర్శం

### పాటించాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ హితవు

మైసూరు, డిసెంబరు 8

దేశము స్వయం సమృద్ధిని సాధించుటకు ప్రతివారూ కృత నిశ్చయముతో కృషి చేయాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

తమకు జరిగిన పౌర సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ చేసిన ప్రసంగంలో రాష్ట్రపతి, యుద్ధములో సర్వతోముఖమై, తిరిగి పుంజుకుని నేడు ఇతరులకు పాయపడగలిగిన శక్తికి అభివృద్ధి అయిన రష్యా, జపాన్, జర్మనీలను చూపి, ఆదేశాల ప్రజలు క్రమశిక్షణతో, నిస్వార్థముగా, అనైక్యత పాటమరించకుండా కృషి చేయటము చేతనే ఇది సాధ్యమైనదని అన్నారు

ఉత్తమ ఫలితాలను సాధించి దేశాన్ని ఉన్నత స్థాయికి కొని పోవుటకు మార్గము నినాదాలివ్వటము, ఆకాశ హర్మ్యాలు నిర్మించటము గాదని నిస్వార్థముగా కృషిచేయటమే పని అన్నారు.

నిన్న ఇచ్చటికి వచ్చిన రాష్ట్రపతి మైసూరు విశ్వవిద్యాలయ గంధాలయ భవనానికి శంకుస్థాపనము జరిపారు.

## వార్ధాలో నేపాలు రాజదంపతులు

వార్ధా, డిసెం 8

బాసిక్ నుండి ప్రత్యేక రైలులో ఇచ్చటికి వచ్చిన నేపాలు రాజదంపతులకు వర్ధా ప్రజలు ఘన స్వాగతమిచ్చారు.

వార్ధా శివమండల్ రాజదంపతులకు సన్మానం ఏర్పాటు చేసింది.

వార్ధా మునిసిపల్ కౌన్సిలు కూడా రాజదంపతులకు పౌర సన్మానం ఏర్పాటు చేస్తున్నది.

రాజదంపతుల రాకను పురస్కరించుకుని వార్ధా నగర వీధులను అలంకరించారు.

## అర్జెంటీనా నుండి ధాన్యం కొనుగోలు

### భారతదేశంతో సంప్రదింపులు

బ్యూనోస్ఐర్స్, డిసెంబరు 8

భారతదేశానికి 50 వేల టన్నుల గోధుమ, 80 వేల టన్నుల బియ్యము అమ్మే విషయమై అర్జెంటీనా ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నది. ఇంకా ఒప్పందం కుదరలేదని గతరాత్రి వ్యవసాయ మంత్రి కార్యదర్శి వెల్లడించాడు.

## ప్రాంతీయ భాషల అభివృద్ధికృషి

### కేంద్రంచే సలహాసంఘం నియామకం

న్యూఢిల్లీ, డిసెం 8

"ప్రాంతీయభాషల అభివృద్ధికిసంబంధించిన వివిధాంశాలను గురించి ప్రభుత్వానికి సలహాయివ్వడానికి ఒక సలహా సంస్థను వెలయింపనున్నారనీ, దానికి భారతీయభాషాసమితిఅని నామకరణం చేస్తారనీ కేంద్రవిద్యాశాఖ ఉపమంత్రి శ్రీభక్తదర్శన్ యివాళ లోకసభలో తెలియచేశారు.

హిందీ, సంస్కృతభాషలు మినహా, యితరఆధునిక భారతీయభాషలన్నింటి అభివృద్ధికి సంబంధించిన సకలఅంశాలను గురించి ఆ సంస్థ సలహాయిస్తుందనీ, రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు, లోకసభ, రాజ్యసభల ప్రతినిధులు, భారతీయ భాషలలో పండితులు, రచయితలు, కొందరు అధికారులు అందులో సభ్యులుగా వుంటారనికూడ ఉపమంత్రి తెలియచేశారు.

## ఈయేడు 6 లక్షల టన్నుల ధాన్యంకొరత

### రాష్ట్రంలో పరిస్థితిని గురించి ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి వెల్లడి

మచిలీపట్నం, డిసెం 8

కృష్ణా, నెల్లూరు, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొన్ని చోట్ల పంటలు బాగానే పండినప్పటికీ ఈ యేడు రాష్ట్రంలో దాదాపు 6 లక్షల టన్నుల ఆహార ధాన్యాలకొరత ఏర్పడినట్లు నిన్న ఇక్కడ రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి వెల్లడించారు.

డా॥ చెన్నారెడ్డి స్థానికలయన్స్ క్లబ్ సమావేశంలో ప్రసంగించారు.

కడప మరికొన్ని ప్రాంతాల్లో పంటల పరిస్థితి ఘోరంగా ఉందనీ, మచిలీపట్నం ప్రజలు గ్రాసానికికూడా కరువేర్పడిందనీ ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

నమ్మదగు లోతులో తవ్వకము సాగించే డెడ్జర్‌ను సంపాదించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నదనీ ఇందుకు కోటి రూపాయలు ఖర్చవుతుందనీ ఆ డెడ్జరుతో మచిలీపట్నం రేవు అభివృద్ధి వరచబడుతుందనీ డా॥ చెన్నారెడ్డి ప్రస్తావించారు. తరువాత మంత్రి మచిలీపట్నం రేవు వ్యవహారాలపై అధికార అనధికార ప్రముఖులతో చర్చించారు.

## స్విడ్జర్లండ్ అధ్యక్షత

### బెర్నే(స్విడ్జర్లండ్) డిసెం 8

స్విడ్జర్లండ్ ప్రభుత్వ పబ్లిక్ ఎకానమీ మంత్రిత్వశాఖ అధిపతి హాన్స్‌పాఫర్ (56) 1966 సంవత్సరానికి స్విడ్జర్లండ్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. పార్లమెంటు ఉభయసభలూ నేడు ఆయనను ఎన్నుకొన్నాయి.

## త్వరలో ప్రధాని శ్రీ శాస్త్రి బర్మాపర్యటన

రంగూన్, డిసెం 8

సమీప భవిష్యత్తులో భారతప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి బర్మా పర్యటనకు రానున్నట్లు తెలుస్తున్నది. అయితే తేదీ ఇంకా నిర్ణయంకాలేదని భారతరాయబారి వైస్ అడ్మిరల్ ఆర్.డి. కటారి నేడిక్కడ అన్నారు. బర్మాసైన్యవసమితి అధ్యక్షుడు జనరల్ నీవిన్ ఆ వార్తా నిచ్చిన శ్రీ శాస్త్రి సిద్ధాంతరీత్యా ఆమోదించారు.

## జనరల్ చౌదరితో జనరల్ మరాంబియో చర్చలు

న్యూఢిల్లీ, డిసెం 8

ఇండో-పాక్ యుద్ధ విరమణ రేఖ నుండిఉభయదేశాల సేనలనూఆగస్టుకు ముందున్న స్థానాలకు ఉపసంహరింపజేసేందుకు సమాలోచనలకై పక్క రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పనుపున వచ్చిన జనరల్ తులియో మరాంబియో ఈవేళ భారత సర్వసేనాని జనరల్ జె.ఎన్. చౌదరిని కలిశాడు. ఇరువురూ గంటన్నరసేపు మాట్లాడుకున్నారు.

ఈచర్చలకు ఉపసేనాని లెఫ్టినెంట్ జనరల్ జె. పి. కుమార మంగళం కూడా హాజరయినారు.

యూనివర్సిటీల బిల్లులు:

## అనంతర చర్యలు ఇప్పుడే తీసుకోబోనని ముఖ్యమంత్రి హామీ

### లోకసభలో ప్రధాని వెల్లడి

### గందరగోళ వాతావరణం మధ్య ముగ్గురు ఎస్.ఎస్.పి. సభ్యుల బహిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8

లోకసభ శీతాకాల సమావేశంలో ఈవేళ మొట్టమొదటి పర్యాయమువలె గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కావించిన విశ్వవిద్యాలయాల చట్టసవరణ బిల్లుల్ని గురించి శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి స్వల్పవ్యవధి ప్రశ్న లేగా ఉదికత్తలు పేగి గందరగోళం జరిగింది. ఈ గొడవలో సభా కార్యక్రమాన్ని అటంకపరుస్తున్నట్లు పేర్కొని స్పీకరు ముగ్గురు సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుల్ని సభనుండి బయటకు పంపారు.

ఈవేళ స్పీకర్ లోకసభనుండి బయిటికి పంపబడిన వారు శ్రీయుతులు మణిరాం బాగ్రి, రాంసేవక యాదవ్, కిషన్ పట్నాయక్.

విశ్వ విద్యాలయచట్ట సవరణ బిల్లుల్ని గురించి విద్యామంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా లఘు వివరణ కావించిన అనంతరం డా॥ రామమనోహర్ లోహియా ఒకఆక్షేపణతెచ్చారు. డా॥ లోహియా చెప్పేది కొంతసేపు విని తానునిర్ణయించాల్సిందేమీ లేదని స్పీకర్ అన్నారు. శ్రీ వి.సి. శుక్లా (కాం) లేచి సభ్యులెవరయినా అభ్యంతరంతెచ్చి ఉపన్యాసాలు చేస్తే ఆ ఉపన్యాసం రికార్డుకెక్కరాదన్నారు సభవారంతా ఒక్కుమ్మడిగా "కూడదు కూడదు" అని నినాదాలు చేశారు. వెంటనే రెండు పర్యాయాలు పాయింటాఫ్ ఆర్డర్లు తెచ్చిన సభ్యుని పాయింట్‌లో పసలేం పరిస్థితులలో ఇక ఆవెంటనే ఆ సభ్యునికి అటువంటి అవకాశంఇవ్వనని ఇందుకు సభవారంగీకరిస్తే అమలు పరుస్తానని స్పీకర్ అన్నారు. దీనివలన లోకసభ చచ్చిపోతుంది అని ఎస్.ఎస్.పి. సభ్యులు లేచి నేరకలు ప్రారంభించారు. దానిపై వారిని స్పీకరు బయిటికి పంపవలసి వచ్చింది.

అంతకుపూర్వం ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఒకప్రకటనచేస్తూ విశ్వవిద్యాలయాల బిల్లులపై తానుఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో మాట్లాడానని విద్యామంత్రితో చర్చించి ఒకనిర్ణయానికి వచ్చేవరకూ అనంతర చర్యలు తీసుకోబోనని ముఖ్యమంత్రి తనకు చెప్పారనీ అన్నారు.

విద్యామంత్రి శ్రీ చాగ్లా ఒకప్రశ్నకు జవాబిస్తూ సంస్థల గౌరవ ప్రతిష్ఠల దృష్ట్యా వైస్ ఛాన్సలర్లుగా సరైన వారిని నియమించాలని తాను ముఖ్యమంత్రులకు, విద్యామంత్రులకు వాగ్దానాన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కావించిన సవరణచట్టాల్ని వస్తుతం అమలుజరుపకుండా చూడాలని యూనివర్సిటీ గ్రాంట్లకమిషన్ కేంద్రానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా వాగ్దానిస్తున్నట్లు శీఘ్రంగాచెప్పారు. తాను కూడా తన అభిప్రాయాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలిపానన్నారు.

## రాజీనామాకు శ్రీ డి. ఎస్. రెడ్డి సంసిద్ధత

హైద్రాబాద్, డిసెం 8: యూనివర్సిటీల ఉద్ధరణకు ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కనీసంయూనివర్సిటీ విద్యా సంఘాల పరిశీలనకైనా పంపకుండా హడావుడిగా ఆమోదించిన సవరణబిల్లుల ప్రహారము అవసరమని అనువని తోస్తే తాను రాజీనామా ఇవ్వడానికయినా సిద్ధమేనని ఉస్మానియా వైస్ ఛాన్సలర్ డా॥ డి. ఎస్. రెడ్డి నేడు పత్రికా విలేకరులగోష్ఠిలో వెల్లడించారు. బిల్లుల్లో ఏర్పాటుచేయబడిన క్లాజులకు అవసరం ఈనాటివరకూఏమీ రాలేదనీ ప్రజావసరాల్ని దృష్టిలో ఉంచుకోకుండా వ్యవహరించడము గాని, ప్రాంతీయ భాషను బోధనా భాషగాచేయ నిరాకరించడము గాని, విద్యాస్థాయి దిగజారనీయడముగాని ఇంతవరకూ జరుగలేదనీ అయినాఅటువంటి బిల్లుల్ని విద్యావేత్తల పరిశీలన లేకుండానే హడావుడిగా రాష్ట్రప్రభుత్వము ఆమోదించిందంటే శేషలము

## ప్రధానికి కనకవర్షం

### పలువురి ముందంజ, మాజీ సంస్థానాధీశుల తోడ్పాటు

న్యూఢిల్లీ, డిసెం 8

ఇరవై మంది మాజీ సంస్థానాధీశులు ప్రధాని శ్రీ శాస్త్రి విజ్ఞప్తిని పాటించి దేశరక్షణ నిధితో అవసరమైన బంగారాన్ని సేకరించడానికి మంగళవారం నాడు జరిగిన తమసమావేశంలో నిర్ణయం కైకొన్నారు. బంగారము సేకరణకై ఈ మాజీ సంస్థానాధీశులు ప్రాంతాలవారీగా సమావేశాలు జరుపుతారు.

మికనీర్ మహారాజా శ్రీ కర్ణిసింగ్ నేడు ప్రధానిశాస్త్రికి 8 వేల గ్రాముల బంగారాన్ని మరువు నిమిత్తం అందజేశారు. కచ్ మహారావుసాహెబ్ ఈవంశీలక్ష గ్రాముల బంగారం ఇచ్చారు, ఆయన నేడు మళ్ళీ రక్షణ నిధికి రు. 20వేలు ప్రధానికి ఇచ్చారు.

ఒక్కొక్కటి మణుగుబరువు ఉండే రెండు బంగారపుముద్దల్ని ఇవ్వడానికి ఒకరు సంసిద్ధత వెల్లడించారనీ ఆయన పేరుతర్వాత ప్రకటిస్తాననీ ప్రధాని శ్రీశాస్త్రినేడోసమావేశంలో తెలియజేశారు మరొకరు బంగారముతో చేసినవారు ఇస్తానన్నారట. ప్రధాని ప్రసంగించిన ఈ సమావేశములో ఆయనకు బంగారము కాండ్లలో మరువు పెట్టే నిమిత్తం 58 వేల గ్రాముల బంగారం లభించింది

విద్యాస్థాయిఅభివృద్ధిని దృష్టిలోఉంచుకొనే సవరణలు నమ్మశక్యంకాకుండా ఉందని డా॥ రెడ్డి విమర్శించారు. ఈ పరిణామంలో తాను ఉస్మానియా అధ్యాపకులందరి పక్షాన నిలుస్తానని కూడా వైస్‌ఛాన్సలర్ ప్రకటించారు.

## బహిరంగ సభ

ఫతేమైదాన్ స్టేడియంలో

*1965 డిసెంబరు 11 వ తేదీ సా॥ 5 గంటలకు*

భారత ప్రధాని

**శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి**

ప్రసంగిస్తారు

కార్యక్రమం

హైద్రాబాద్ నగర మేయర్ పౌర సన్మానపత్ర సమర్పణ, తిరుపతి తిరుమల దేవస్థానం వారిచే స్వర్ణ సమర్పణ, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రుల ప్రసంగాలు.

అత్యధిక సంఖ్యలో ప్రజలెల్లరు హాజరై ప్రధాని ప్రబోధం వినండి

సాయంత్రం 4-30 లోపుననే మీ మీ సీట్లలో ఉండండి

టి. రామచంద్రరావు
సమాచార పౌర సంబంధాల శాఖ
డైరెక్టర్, హైదరాబాద్.

## శ్రీ ఎన్. టి. రామారావు బృందం సినీకళాకారులకు స్వాగతం!

దేశ భక్తి ప్రపూరితులై, దేశసరిహద్దుల రక్షణకై ప్రాణాలొడ్డి పోరాడే జవానుల సంక్షేమనిధి సేకరణకై ఆంధ్ర పట్టణాలలో వినోద ప్రదర్శనలిచ్చి, ముఖ్యవీధులలో యాచించి లక్షోపలక్షలు సేకరించిన ఆంధ్ర సినీ కళాకారుల బృందానికి రాజధాని నగర పౌరుల గౌరవాభిమాననీరాజనాలు!!

నేడు సాయంత్రం 2 గంటలనుంచి రాత్రి 7 గంటల వరకు

సికింద్రాబాద్ ముఖ్యవీధులలో (మహాత్మాగాంధి విగ్రహం వద్ద బయలుదేరి, మహాత్మాగాంధిరోడ్, జనరల్ బజార్, టుబాకోబజార్, రాష్ట్రపతి రోడ్, మార్కెట్ రోడ్, స్టేషన్ రోడ్డులలో)

రేపు సాయంత్రం 2-30 నుండి రాత్రి 7-00 వరకు

హైద్రాబాదు ముఖ్యవీధులలో (ఆబిడ్స్‌నుండి బయలుదేరి, మోజంజాహి మార్కెట్, ఉస్మాన్‌గంజ్, సిద్దియంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగుడా, సుల్తాన్ బజార్, నారాయణగూడ, చిక్కడపల్లి)

మన నటీనటులు పర్యటించేప్పుడు క్రమశిక్షణ, త్యాగం ప్రదర్శించాలి.

11వ తేదీ రాత్రి 7 గం.కు నిజాం కళాశాల ఆవరణలో

ప్రధాని గౌ॥ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమక్షంలో

*ఆంధ్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతను వినోద, ప్రబోధాత్మక ప్రదర్శనలు:*

"దంతవేదాంతం"
రచన: శ్రీ భమిడిపాటి.
నటవర్గం: ఎస్. వి. రంగారావు, మిక్కిలినేని, ధూళిపాళ, కె. వి. ఎస్. శర్మ, రామకృష్ణ, భూపాలరావు, శ్రీమతి ఛాయాదేవి.

"దేశభక్తి"
రచన:- శ్రీ మధురశ్రీ.
నటవర్గం: శ్రీయుతులు శాంతారావు, రాజనాల, రామకృష్ణ, ఎ. వి. సుబ్బారావు (జూ), కృష్ణారావు, శ్రీనివాసరావు, ప్రసాద్, కుమారి సుమతి.

"జయం మనదే"
-:రచన:-
శ్రీ సముద్రాల (జూ), మహారథి.
-:పాటలు:-
శ్రీ నారాయణరెడ్డి.
-:నటవర్గం:-
శ్రీయుతులు ఎన్. టి. రామారావు, ముక్కామల, పద్మనాభం, పేకేటి, సత్యనారాయణ, బాలకృష్ణ, వేణుమాధవ్, రామతంద్రరావు, జగ్గారావు, సుబ్బారావు, కృష్ణారెడ్డి, సాంబశివరావు పార్టీ, కుమారి దేవిక, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

నాట్యములు:- శ్రీమతి రాజసులోచన, కుమారి గీతాంజలి. సంగీతం: శ్రీ ఘంటసాల.

గమనిక — డోనర్లు, రూ. 100/- టిక్కెట్లు కొన్నవారు ఫతేమైదాన్ కోట్లలో 2వ నెంబర్ షాపులోగల హైద్రాబాద్ సన్నాహక సంఘం ఆఫీసుకువచ్చి కూపన్లు తీసుకొనవచ్చును.

స్థలవిరాళం: వాణీ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

## అమ్మకమునకు

మలక్‌పేట పోలీసు ఆస్పత్రి సమీపమున మెయిన్‌రోడ్‌పైన 1,000 చదరపు గజముల స్థలంలో నిర్మించబడియున్న అర్మన్ డైలక్స్ బంగ్లా నెం. 18-8-969 మరియు కొద్ది దూరములో వున్న 600 చ. గజముల ఖాళీ స్థలం అమ్మకమునకు గలవు.

పై అడ్రసునందు వ్యక్తిగతంగా ఉ॥ 8-0 నుండి 10-0 మరియు సా॥ 4-0 నుండి 6-0 మధ్యన సంప్రదించవచ్చును.

## కావలెను

అనుభవంగల టర్నర్ అండ్ మైమేకర్; వ్యక్తిగతంగా సంప్రదించండి:

దక్కన్ స్టేన్‌లెస్ స్టీల్ అండ్ వైర్ ఇండస్ట్రీస్

19/4, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

కాంపౌండ్ పెనం కొరకు

ప్రభాత్ ఇంక్స్ వర్క్స్, అర్గావ్ (మహారాష్ట్ర)

## శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణంగా, బలహీనతగాను, మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయముకాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) చాల విధములైన గుప్త రోగములను నయముచేసిన సెక్సువల్ స్పెషలిస్టు వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును యౌవనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరములయొక్క బలహీనతకు మందులవల్ల నీకాక విద్యుచ్ఛక్తి యంత్రములవలన కూడ బాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము

ఉ॥ 8 గం॥ 1 గం॥ సా॥ 4 గం॥ 9గం.

**రాయ్ మెడికల్ హాల్**

1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

## రాష్ట్రప్రభుత్వానికి ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అభినందనలు

హైదరాబాద్, డిసెం 8

వాల్గింట మూడు వంతులు పంట నష్టాలు వచ్చినవల్ల పోయిన ప్రాంతాలకు తిస్తు రెమిషన్ ఇవ్వనిశ్చయించినదన్న వార్తవిని, ఇందుకు ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ లక్ష్మణదాసు అభినందించారు.

ప్రభుత్వం ఇంకా స్వాధీనంచేసుకొని ఎస్టేట్ గ్రామాలలోని సాగువారుల కురమ్మతును స్వీకరించుటకు ప్రభుత్వం నిశ్చయించినదని తెలిసి, ఇందుకు కూడా వీరు ప్రభుత్వాన్ని అభినందించారు.

## తూర్పు జర్మని ఆర్థిక మంత్రి ఆత్మహత్య

పశ్చిమ బెర్లిన్, డిసెం 8

తూర్పు జర్మని ఆర్థిక మంత్రి డా॥ ఎరిక్ ఎపెల్ నిన్న తన కార్యాలయములో పిస్టల్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఇక్కడ ప్రకటించబడింది. తమ నాయకుడు వాల్టర్ ఉల్బ్రిట్‌తో తీవ్ర భేదాభిప్రాయాలు వున్నందున ఆయన ఈ ఆత్మహత్యకు పూనుకున్నాడని పశ్చిమ బెర్లిన్ మేయర్ హెర్ బిల్లీ బ్రాండ్ వెల్లడిస్తున్నారు.

ఆంధ్ర విశ్వావసు సం॥
మార్గశిర కృష్ణ పాడ్యమి
రా 8-20 మృగశిర రా 9-31
తెవ 5-12 నుంచి
(శాలివాహనశకము : 18-9-1887)
9-12-1965 గురువారము

# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 డిసెంబరు 1965 గురువారం

## కాశ్మీరును గూర్చి చర్చలు జరుగవు

—0—

సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రి మిస్టర్ కోసిగిన్ ప్రయత్నాల ఫలితంగా రాబోవు సంవత్సరం జనవరి నెల మొదటి వారంలో భారత ప్రధాన మంత్రి, పాకిస్తాన్ అధ్యక్షుల మధ్య రష్యాలోని తాష్కెంట్‌లో సమావేశము, చర్చలు జరిగెడి సూచనలు స్పష్టముగా కనుపించుచున్నవి. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలు, సమస్యలను గూర్చి పరస్పర చర్చలు జరుపడానికి రెండు దేశాల అధిపతులు సమావేశము కావడములో భారతదేశానికి యెంత మాత్రము ఆభ్యంతరము లేదు; శాంతియుత సంప్రదింపులు, చర్చలు భారతదేశానికి సంతోషకరమైనవే. పాకిస్తాన్ పాలకులతో మన రెండు దేశాల సంబంధాలను గురించి చర్చలు జరుపడానికి భారతదేశము తన సంసిద్ధతను యెన్నటినుండో ప్రకటించుచున్నది. కాని యెప్పటికప్పుడు పాకిస్తాన్ పాలకులే శాంతియుత చర్చలకు, సమావేశాలకు ప్రతిబంధకాలు కలిగించుచున్నారు; యీ మన సత్తత్వము యిప్పటికి గూడ పాకిస్తాన్ పాలకుల నుండి తొలగి పోలేదు.

రెండు దేశాల సంబంధాలను గూర్చి సంప్రదింపులు జరుపడానికి సిద్ధమయినంత మాత్రాన భారతదేశము తన సరిహద్దుల సమగ్రతను గూర్చి, సార్వభౌమాధికారాన్ని గూర్చి బేరసారాలు చేయగలదనీ యెవరును భ్రమించరాదు. ఈ విషయాన్ని మన ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి యిటీవల అనేక పర్యాయాలు స్పష్టము చేసినారు. మొన్న ఢిల్లీ సమీపాన ఒక బహిరంగసభలో మాట్లాడుచు తాష్కెంటులో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో జరుగనున్న సమావేశములోని చర్చలలో కాశ్మీరు ప్రస్తావన యెంతమాత్రము ఉండదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి పునరుద్ఘాటించినారు. ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి చేసిన యీ ఉద్ఘాటన మిక్కిలి సమంజసముగానూ, వివేకవంతముగానూ ఉన్నది; భారత ప్రజల అభిప్రాయాలను యీ ఉద్ఘాటన నూటికి నూరుపాళ్ళు ప్రతిబింబించుచున్నది. కాశ్మీరు చర్చనీయాంశము కాదన్నది భారతదేశపు ప్రాథమిక విధానమని, యీ విధానము నుండి భారతదేశము ఒక అంగుళము గూడ ప్రక్కకు తొలగదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి స్పష్టీకరించడము ముదావహము.

తాష్కెంటు సమావేశములో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో జరిగెడి చర్చల నుండి కాశ్మీరును పూర్తిగా తొలగించవలెనని తాష్కెంటు సమావేశపు ఆహ్వానాన్ని అంగీకరించడానికి ముందే తామురష్యా ప్రభుత్వానికి స్పష్టము చేసినట్లు శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ఢిల్లీ బహిరంగ సభలో వెల్లడించినారు. తాష్కెంటు చర్చలలోనికి కాశ్మీరు ప్రస్తావనను రానీయగూడదన్నది సమంజసమైన, సహేతుకమైన నిర్ణయము. కాశ్మీరు భారతదేశపు అంతర్భాగము; భారత సార్వభౌమాధికారము ప్రశ్నించడానికి వీలు లేనిది. నిజానికి యీ పరిస్థితులలో మనము పాకిస్తాన్‌తో చర్చలకు సిద్ధము కావడమే యెంతో ఉదారమైన విషయము. ఒక వైపున పాకిస్తాన్ కాల్పులు ఆగనే లేదు; రాజస్థాన్‌లోను, లాహోరు సెక్టరులోను, త్రిపురా సరిహద్దుల మీదను పాకిస్తాన్ కాల్పులు కొనసాగుచున్నట్లు వార్తలు ప్రకటితమైనవి. యుద్ధవిరమణ రేఖను అతిక్రమించు పాకిస్తాన్ మన సరిహద్దుల మీద ఉద్రిక్తతను రెచ్చగొట్టుచుండగా మనము శాంతియుత చర్చలకు కూర్చుండడము సాధ్యము కాని విషయము. ఈ క్లిష్ట పరిస్థితిని రష్యా తదితర రాజ్యాలు జాగ్రత్తగా, సానుభూతితో గమనించవలసియున్నది.

—

## భారత్‌పై పాకిస్తాన్ ఆరోపణలు

రాజస్థాన్‌లో కవ్వింపులకు దిగుతున్నట్లు పాకిస్తాన్ ఫిర్యాదు

ఐక్యరాజ్యసమితి, డిసెం 8

రాజస్థాన్‌లో సైనిక చర్యలను విరమించకపోతే తాను ప్రతీకార చర్యలు గైకొనవలసివస్తుందని నిన్న రాత్రి పాకిస్తాన్ హెచ్చరించింది.

ఇందువల్ల తిరిగి యుద్ధం ప్రజ్వలించే అవకాశం ఉన్నదనీ, ఒకవేళ యుద్ధమే ప్రజ్వలిస్తే దానికి భారత ప్రభుత్వమే బాధ్యతవహించవలసివుంటుందనీ ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి సయ్యద్ అమజద్ అలీ అన్నారు.

భారతదేశము నవంబర్ 8వ తేదితర్వాత 9 సార్లు దాడిజరిపినట్లు వీరు ఉదాటుకు వచ్చిన జాబులో వివరించారు.

—

### మహిళల ప్రథమ చికిత్సా శిక్షణ కేంద్రము

హైదరాబాదు డిసెం 8

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ మహిళా విభాగము వారు నెలరోజుల కయి ఏర్పాటుచేసిన మహిళల ప్రథమ చికిత్సశిక్షణ కేంద్రము గత బృహస్పతి వారముతో ముగిసింది. 50మందిమహిళలు ఈశిక్షణపొందారు.

శిక్షితులకు గాంధి భవనములో ఒక వీడ్కోలు సమావేశము యేర్పాటు చేయబడినది. ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యల్ - లక్ష్మణదాసు ఈసమావేశానికి అధ్యక్షతవహించారు. మహిళావిభాగ్ కన్వీనర్ శ్రీమతి టి. కాంతాబాయి (యం. యల్. ఏ.) స్వాగతవచనాల చెప్పారు.

ప్రస్తుత అసాధారణ పరిస్థితులలో మహిళలు సముచితపాత్రను నిర్వహించాలని, స్త్రీలు ఆసక్తి చూపినగాని బంగారుబాండ్ల పెట్టుబడి పథకము విజయవంతముకానేరదని శ్రీ లక్ష్మణదాసుగారు కోరారు.

—

## జవాన్‌ల కుటుంబాలకు సంక్షేమనిధి

దాతలకు బ్రిగేడియర్ సయీద్ సూచన

హైదరాబాదు, డిసెంబరు 8

ఆంధ్రప్రాంతపైన్యాధికారి బ్రిగేడియర్ జి. యం. సయీద్ యుద్ధంలో హతగాత్రులయిన సైనికులు, మరణించిన సైనికుల కుటుంబాలకు విరాళాలు యివ్వదలచినవారు నగదుకాని, చెక్కులుగాని ఈ నిధిపేరుపై సరియైన చిరునామాకు పంపాలని సూచిస్తున్నారు.

ఇటీవల యుద్ధములో హతగాత్రులయిన జవాన్‌లు, మరణించిన జవానుల కుటుంబాల సహాయార్థము కేంద్ర ప్రభుత్వము ఒకనిధిని ఏర్పాటు చేసింది. కాని నగదు, చెక్కులు జవాన్‌లనుండే మార్గము విరాళము అని వస్తువాగ్రయనీ, కావున నిర్దుష్టముగా విరాళాలు ఏ నిమిత్తమో తెలుపాలని వీరు కోరుతున్నారు.

## రాష్ట్రపు మూడు ప్రాంతాల్లో యువజన సదస్సులు

హైదరాబాద్, డిసెంబరు 8

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లోని మూడుప్రాంతాల్లో సదస్సులు జరుపడం నిశ్చయించారు.

మొదటి సదస్సు 1966 సంవత్సరం జనవరి మొదటి వారములో తెలంగాణా ప్రాంతములో కరీంనగర్ జిల్లా వేములవాడ గ్రామములో జరుప నిశ్చయించబడింది.

దీనితరువాత మిగిలిన రెండు సదస్సులు కోస్తాజిల్లాలలో ఒకటి, రాయలసీమలో ఒకటి జరుపబడును.

ఈ సదస్సులలో కేంద్రఉక్కుగనుల మంత్రి శ్రీ యస్ - సంజీవరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, భారతీయయువజన కాంగ్రెసుసభ్యుడు శ్రీ దినేశ్ సింగ్ పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ డి. గోవర్ధన రెడ్డి దేశములోని ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో యువజనకాంగ్రెసును సైతన్యవంతం చేయుదృష్ట్యా ఈ సదస్సులు జరుపబడుతున్నాయని అన్నారు.

వేములవాడ సదస్సులో యువజనులందరూ పాల్గొనాలని కరీంనగర్ యువజన కాంగ్రెసుసంఘము ప్రధాన కార్యదర్శికి వేములవాడకు రాగల వలంటీర్ల పేర్లు డిసెంబరు 20వ తేదిలోపుగా పంపాలని ఆయన తెలియజేశారు.

—

## అజ్ఞాత నాగాలతో ప్రధాని శ్రీశాస్త్రి చర్చలు

జనవరి 12 16 తేదీల మధ్య జరుగవచ్చని అస్సాం ముఖ్యమంత్రి ఆశాభావం

కలకత్తా, డిసెంబరు 8

తాష్కెంట్ సమావేశం నుండి భారతదేశానికి ఢిల్లీలో అజ్ఞాత నాగాల ప్రతినిధులను కలుసుకొనుటకు ప్రధాని శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి అంగీకరించినట్లు, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ఇంకవరకూ అట్టి సమావేశానికి తేదీ నిర్ణయం జరుగలేదనీ, బహుశా అది జనవరి 12- 16 తేదీల మధ్య జరుగవచ్చని అన్నారు.

—

## సహకార వ్యవసాయ క్షేత్రాలకు ప్రత్యేక ప్రాధాన్యము

జాతీయ సహకార వ్యవసాయ సలహాసంఘము సూచన

కొత్తఢిల్లీ, డిసెం 8

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతములోని 5 వేల ఎకరాల భూమిని సహకార వ్యవసాయ క్షేత్రాలు కిందకు తీసికోవాలన్న మైసూరు ప్రభుత్వ ప్రతిపాదనను జాతీయ సహకార వ్యవసాయ సలహా సంఘము ఆమోదించింది. ఒక్కొక్క సహకారవ్యవసాయ క్షేత్రము కింద 5 వందల ఎకరాల భూమివుండాలి. ముప్పైమంది సభ్యులుండాలి. ఈ సాధారణసహకార వ్యవసాయ క్షేత్రాలు కలసి, సమాఖ్యగా ఏర్పడతాయి- ఈ సమాఖ్య ద్వారా ఇవి నిర్మాణ, సాంకేతిక సహాయాన్ని పొందుతాయి.

సలహాసంఘ సమావేశానికి కమ్యూనిటీ డెవలప్‌మెంటు శాఖ ఉపమంత్రి శ్రీ బి-యస్-మూర్తి అధ్యక్షత వహించారు.

వ్యవసాయ విత్తనాలు, ఎరువుల సప్లయిలో, వ్యక్తులకంటే, సహకార వ్యవసాయ క్షేత్రాలకే ప్రాధాన్యత నియాలని వ్యవసాయ శాఖలహా, పంచాయతీ సమితులకూ సూచించినట్లు ఉపమంత్రి చెప్పారు.

---

## ఢిల్లీలో షెడ్యూలు జాతుల ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 8

షెడ్యూల్ జాతుల ప్రత్యేక సాంఘిక ప్రయోజనాలను చర్చించడానికి ఈనెల 9, 10 తేదీలలో షెడ్యూల్ జాతులకు చెందిన పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర మంత్రులు ఇక్కడ సమావేశమవుతున్నారు. వీరు షెడ్యూలు జాతుల పునర వ్యవస్థీకరణకై లోకల్ కమిటీ సమర్పించిన నివేదికను కూడా వీరు చర్చిస్తారు.

ఈ సమావేశం చర్చించే అంశాల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని కమిటీ నివేదిక పట్ల ప్రభుత్వం నిర్ణయాలు చేయగలదని నేడు లోకసభలో కేంద్ర న్యాయ, సాంఘిక భద్రత మంత్రి శ్రీ ఆళోక సేన్ శ్రీ పి. సి. చక్రవర్తి తెలియజేశారు.

ఈ కమిటీపై షెడ్యూలు జాతుల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకొన్న తర్వాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరిక దృష్ట్యా ఈ ప్రత్యేక సమావేశం జరుగుతుందని ఆయన వివరించారు.

## అవినీతి నేరాలకు ఉద్యోగుల తొలగింపు

హైదరాబాద్, డిసెంబర్ 8

కుకట్‌పల్లిలో రాసాయనికమందుల ఫ్యాక్టరీని నిర్వహించే ఇండియన్ డ్రగ్సు అండ్ ఫార్మస్యూటికల్స్ సంస్థలో సెక్యూరిటీ ఇన్‌స్పెక్టరుగా పని చేస్తున్న యస్. కె. రాజును ఉద్యోగములోంచి బర్తరఫ్ చేశారు. ఫ్యాక్టరీ ఆవరణలో పశువులు మేతమేసేందుకు అనుమతి యిచ్చినందుకు రూ 225లు పుచ్చుకున్నారని ఆయనపై అభియోగము. ఫ్యాక్టరీ ప్రాంతంలోని ఒక వీరునుంచి ఇసుక తవ్వుకుపోయేందుకు అనుమతించినందుకుగాను ఒక మూసాపేట వాస్తవ్యునివద్ద నుంచి రూ 50 లూ ఫ్యాక్టరీ ప్రాంతం నుంచి గ్రానైట్ తవ్వుకుపోయేందుకు అనుమతించినందుకు మరో వ్యక్తి వద్దనుంచి రూ 45లూ తీసుకున్నారని కూడా ఆయనపై నేరం ఆరోపించబడింది. కేంద్ర నేర పరిశోధకశాఖకు చెందిన ప్రత్యేక పోలీసు సంస్థ హైదరాబాదు విభాగం యీ అభియోగాలను గురించి దర్యాప్తు జరిపింది. ఆ దర్యాప్తు ఫలితంగా ఆయనను ఉద్యోగంలోంచి బర్తరఫ్ చేయడం జరిగింది.

ఆగ్నేయమండల రైల్వేలో పని చేస్తున్న నలుగురు ఉద్యోగులనుకూడా ఉద్యోగంలోంచి తొలగించారు. ఉద్యోగంలో చేరేముందు తప్పుడు సమాచారము యిచ్చినందుకుగాను టికెటు కలెక్టర్లు, యమ్. సత్యనారాయణ, జి. రాంకోటారావులనూ, పంటర్‌గా పని చేస్తున్న యస్. రాంబాబునూ ఉద్యోగంలోంచి తొలగించారు. రూ 30లు కాజేసినందుకుగాను వాల్తేరులో రిలీవింగు గుమాస్తాగా పనిచేస్తున్న సిహెచ్. గోపాలకృష్ణను ఉద్యోగంలోంచి తొలగించారు.

భీమాకు సంబంధించి అవినీతికి ఒడిగట్టినందుకుగాను బి. మల్లయ్యకుఆరు నెలల కఠినశిక్ష. జి. సత్యనారాయణ జి. మల్లేశం, యస్. సి. రాములు అనే ముగ్గురికి రెండు నెలల కఠినశిక్షవిధించబడింది.

భారత ప్రభుత్వ కేంద్ర నేరపరిశోధక శాఖకు చెందిన ప్రత్యేక పోలీసు సంస్థ హైదరాబాదు విభాగంపై కేసులను దర్యాప్తు జరిపింది.

---

## 26వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాదు, డిసెం 8

ఎగ్జిబిషన్ సొసైటీ వారి సలహా సంఘము నిన్నటి దినము సంఘాధ్యక్షుడు హోంశాఖా మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షతన సమావేశమయి నల్లగొండలో డిసెంబరు 12వ తేది నుండి 27వ తేది వరకు వ్యవసాయ, పరిశ్రమల ప్రదర్శనకొరకాదిని ఏర్పాటు చేయనిశ్చయించారు. ఈ సంఘంవారు 1966 సంవత్సరం జనవరి 1వతేదినుండి హైదరాబాదులో ప్రారంభం కానున్న 26వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు సంబంధించిన వివిధ సమస్యలను ఈ సమావేశంలో చర్చించారు.

నెలవుల దినాల్లో ఎగ్జిబిషను ప్రేక్షకుల కొరకు ఉదయం తెరచి ఉంచాలని తీర్మానింపబడింది పండ్లుపుష్పాలకంటే కూరగాయల ప్రదర్శనకు ఎక్కువ ప్రాధాన్యతఇవ్వాలనికూడా నిర్ణయించబడింది.

—

## దండకారణ్య అభివృద్ధి సంస్థ 32వ సమావేశం

భోపాల్‌లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

కోరాపుట్, డిసెం 8

దండకారణ్య ప్రాంతాన్ని అభివృద్ధిపరచేందుకు కృషిచేసే అధికార సంస్థ శాలూకు 32వ సమావేశాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా, భోపాల్‌లో డిశంబరు 11న ప్రారంభిస్తారు. దండకారణ్య అభివృద్ధి సంస్థ సమావేశం భోపాల్ జరగటము ఇదే మొదటిసారి. న్యూఢిల్లీ, కలకత్తా, భువనేశ్వర్, దండకారణ్య ప్రాంతంలోని ఇతర ప్రదేశాలలోనూ ఇంతకుముందు ఈసంఘ సమావేశాలు జరిగాయి.

---

## నేతాజీనగర్ గుడిసెలకాలనీకి ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిసెం 8

నేతాజీనగరు గుడిసెల కాలనీకి ఆంధ్రప్రదేశ్ గుడిసె నివాసుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఐ. అందూస్ ప్రారంభోత్సవముచేస్తూ గుడిసె నివాసులు క్రమశిక్షణతో మెలిగి, నియమ నిబంధనలను పాటించాలని చెప్పారు. ఈకాలనీ ప్రధాన సంఘానికి శాఖగా వుంటుంది.

ఈకాలనీ సంఘానికి అధ్యక్షుడు శ్రీ హైదర్‌ఖాన్, ఉపాధ్యక్షుడు- శ్రీ ఎ. వర్సిహ్మ, కార్యదర్శి-శ్రీ యస్. యాదయ్య, కోశాధికారి-శ్రీ జి. ముత్తయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి-శ్రీ యస్.నర్సిములు. ఎన్నికైనారు.

## వస్త్రాల మిల్లుల్లో 22,500 కార్మికుల తొలగింపు

### గత పదినెలలలో జరిగినట్లు కార్మికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 8

వస్త్రాల మిల్లులలో పనిచేసే కార్మికులలో 22,500మంది ఈసంవత్సరంలోని తొలి పదినెలల కాలంలో తొలగించబడినట్లు కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య రాజ్యసభలో చెప్పారు.

తయారైన సరుకు అమ్మక మిగిలిపోవటం, ముడిపత్తి సరిగా లభించకపోవటమే ఈతొలగింపునకు కారణమని మంత్రి వివరించారు.

అప్పులను తిరిగి చెల్లించగలిగిన స్థోమత ఉన్న మిల్లులకు రిజర్వుబ్యాంకు అప్పులిస్తుందని మంత్రి మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు.

.....

## జర్నలిస్టుల వేతనబోర్డు

జనవరి 1 న హైదరాబాదులోనా

పాట్నా, డిసెం 8

వర్కింగ్ జర్నలిస్టుల వేతనబోర్డు, వాన్-వర్కింగ్ జర్నలిస్టుల వేతన బోర్డుల సంయుక్త విచారణ ఇచ్చట మూడురోజులు జరిగింది.

ఈరెండు వేతన బోర్డులకూ మాజీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సీందే అధ్యక్షులుగా ఉన్నారు.

స్థానిక వర్కింగ్ జర్నలిస్టులు, పత్రికాధిపతులు ఈ వేతనబోర్డులముందు సాక్ష్యమిచ్చారు.

అస్సాం వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ వారు కూడా ఇచ్చటే వేతనబోర్డులముందు సాక్ష్యమిచ్చారు.

జనవరి 11వ తేదీనుండి వేతన బోర్డులు హైదరాబాదులో సాక్ష్యం సేకరిస్తారు.

.....

## సంవత్సరపు జడ్జీల విచారణ బిల్లుపై పరిశీలన

విజ్ఞప్తులు పంపుటానే గడువు తేదీ జనవరి 8 వ తేదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

1964వ సంవత్సరపు జడ్జీల విచారణ బిల్లు పరిశీలనకై పార్లమెంటు ఉభయ సభలకు చెందిన సభ్యులతో ఏర్పాటయిన సంఘం ఈనెల 4వ తేదీన డిప్యూటీ స్పీకర్ శ్రీ యస్. విశ్వనాథ్ రావు అధ్యక్షతన సమావేశమై ఈ సంఘం పరిశీలన నిమిత్తం ఈ బిల్లుకు సంబంధించి విజ్ఞప్తులు పంపగోరే పబ్లికుసంస్థలు, సంఘాలు, ప్రయివేటు వ్యక్తులు తమ విజ్ఞప్తి శాలూకు 60 ప్రతులను 1966 జనవరి 8వ తేదీలోగా కార్యదర్శి లోకసభ కార్యదర్శి కార్యాలయం, న్యూఢిల్లీ అన్న చిరునామాకు పంపాలనిని నిర్ణయించడం జరిగింది. ఇలా విజ్ఞప్తులు అందచెయ్యడంతో పాటు మౌఖిక సాక్ష్యం ఇవ్వగోరేవారు అటువంటి సదుపాయం కలుగ చెయ్యవలసిందిగా కోరుతూ ముందుగా వ్రాసుకోవలసి ఉంటుంది. లోకసభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు 1964 ఫిబ్రవరి 14వ తేదీనాటి భారత ప్రభుత్వ అసాధారణ గెజిట్టులో ప్రచురించారు. ఈ పరిశీలన సంఘం మౌఖిక సాక్ష్య సేకరణకయి 1966, జనవరి 12 వతేదీనుంచి న్యూఢిల్లీలో సమావేశం అవుతుంది.

—

## వంతెన నిర్మాణంలో జనుమునార ఉపయోగం

లండన్, డిసెం 8

ప్లాస్టిక్ పూతపూసిన జనుము వారను ఉపయోగించిన ఫలితంగా స్కాట్లాండ్, డుండీవద్ద టే నదిపై వంతెన నిర్మాణం పని త్వరత్వరగా జరుగుతున్నది. ఈ వంతెన నిర్మాణానికి పౌండ్లు 5,000,000 లు అవుతుంది.

ఈ వంతెన పొడవు నుమారు మైలున్నర ఉంటుంది. నిర్మాణంపని సంవత్సరములో పూర్తికావాలి. డండీ, పైఫ్‌లమధ్య ఇప్పుడున్న ఫెరీకిలిదులు ఈ వంతెన వాడుకలోకి వస్తుంది.

వంతెన రోడ్ల నిర్మాణంలో ప్లాస్టిక్ పూతపూసిన కవర్లను ఉపయోగించుతున్నారు, కాంక్రీట్ పోసిన తరువాత ఈ కవర్లను పరచి వాటిక్రిందికి అతికిని పంపిస్తున్నారు. ఫలితంగా వాహనాల రాకపోకలకు ఉపయోగపడే రోడ్లు త్వరత్వరగా గట్టిపడుతున్నవి. ఈరోడ్ల వెడల్పు 22 అడుగులు.

మామూలు పద్ధతిలో కాంక్రీటు ఎండిన తర్వాత-నిర్మాణాన్ని నిలబెట్టే స్తంభాలను తొలగిస్తారు. ఈ కవర్లను ఉపయోగించిన ఫలితంగా స్తంభాలను మామూలుకంటే త్వరగా తొలగించడము సాధ్యపడుతున్నది. అంతేకాదు కాంక్రీట్ ఒకచోట కాగాఎండి మరొకచోట తడిగాఉండే ప్రమాదాన్ని కూడా ఈ పద్ధతి నివారించుతున్నది. వ్యవసాయపరిశ్రమలలో కూడాప్లాస్టిక్ పూతపూసిన కవర్లు చాలాఉపయోగపడుతున్నవి.

## జనసంఘ్ వాలంటీర్లకు ప్రభుత్వ ఆయుధాలు

పాక్ దుష్ప్రచారం కేవలం నిరాధారమని రాజ్యసభలో ప్రధాని ఖండన

న్యూఢిల్లీ, డిసెం 8

భారతదేశంలోని జనసంఘం వాలంటీర్లకు ప్రభుత్వము ఆయుధాలను ఇచ్చిందని, వారు కాశ్మీర్‌లోని ముస్లిములపై అత్యాచారాలు చేస్తున్నారనే పాకిస్తాన్ దుష్ప్రచారం కేవలం నిరాధారం, అసత్యమని నిన్న రాజ్యసభలో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ఖండించారు.

శ్రీ ఎ.బి వాజపేయీ (జనసంఘ్) సమాధానమిస్తూ పాకిస్తాన్ రేడియో, వార్తా పత్రికలను చదివితే ఇలాంటి వార్తలు పెద్దఆశ్చర్యాన్నికలుగజేయవని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు. పాకిస్తాన్ భారత్‌లో మతకలహాలను సృష్టించాలని మొదటినుండి ప్రయత్నిస్తున్నది. కాని భారత్‌లోని ప్రజలు మాత్రం సమైక్యతతో ఆ ప్రయత్నాన్ని వమ్ముచేస్తున్నారని ప్రధాని ప్రజలను కొనియాడారు.

శ్రీ వాజపేయి ఆఫ్ఘనిస్తాన్ పార్లమెంటు సభ్యుడుగా పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు పాక్ రేడియో దుష్ప్రచారాన్ని తెలియజేశారని, ఆ తర్వాత అన్యరాజ్యసమితిలో పాక్ ప్రతినిధి జనసంఘ్ వాలంటీర్లకుఆయుధాలు అందజేశాయని, కాశ్మీర్‌లో వాళ్ళు అత్యాచారాలు చేస్తున్నారని ప్రధాన కార్యదర్శి ఉథాంటుకు లేఖద్వారా ఫిర్యాదుచేశాడని కూడా ఆయన సభలో వెల్లడించారు.

....

### జడ్‌చర్ల కళాశాల సైన్సు అసోసియేషన్

జడ్‌చర్ల, డిసెం 8

స్థానిక కళాశాల సైన్సు అసోసియేషన్ ప్రారంభోత్సవము ఇటీవల జరిగినది. మహబూబ్‌నగర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రంగారావుగారు సమితి ప్రారంభిస్తూ శాస్త్రీయ విధానాల గురించి ప్రసంగించారు.

స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ మరియు సైన్సు సమితి అధ్యక్షులయిన శ్రీ లక్ష్మణస్వామిగారు శాస్త్రీయ విధానాలు కేవలం విజ్ఞాన రంగంలోనే గాక జీవితంలోని అన్ని రంగాల్లోనూ చాల అవసరమయినవని ఆ శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలని అన్నారు-

సైన్సు అసోసియేషన్ ఉపాధ్యక్షులు, రసాయన శాస్త్రంలో పీ హెచ్ యర్ ఉపన్యాసకులు అయిన శ్రీ కృష్ణకుమార్‌గారు అతిథులకు సభికులకు ఆహ్వానం చెప్పి ఈ సంవత్సర మంతా సైన్సు సమితిచేపట్టిన కార్యక్రమాలు వివరించారు.

కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

---

## కాశ్మీర్ వ్యవహారాలలో యితరుల జోక్యం

భారత ప్రభుత్వం సహించదని రాష్ట్రపతి ప్రకటన

బెంగ్లూర్, డిసెం 8

కాశ్మీర్‌లో ఏమైనాఇబ్బందులుంటే అక్కడి ప్రజలకు సంతృప్తికరమయిన విధంగా వాటిని పరిష్కరించడము తన బాధ్యతగా భారత ప్రభుత్వము గుర్తించినదని కాశ్మీర్ వ్యవహారాల్లో జోక్యం కలిగించుకునే అధికారము ఇతరులకెవరికీ లేదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఇక్కడ అన్నారు.

పాకిస్తాన్‌తో ప్రస్తుతం యేర్పడిన విధానం భారత దేశం తనకై తాను తెచ్చుకున్నది కాదని ఈ దేశములోని ప్రజలు జయటనుండి వచ్చి తిరుగుబాటును లేవదీయ ప్రయత్నించారని ఇబ్బందుల సృష్టించారని రాష్ట్రపతి అన్నారు.

గాంధిస్మారక నిధివారు నిర్మించిన గాంధి భవనానికి రాష్ట్రపతి ఈ రోజు ప్రారంభోత్సవం చేశారు.

పాకిస్తాన్ ఆక్రమిత అమృతసర్ పై పాకిస్తాన్ బాంబుల వేసిందని వ్యాపారకేంద్రాలు మీద బాంబులు వేసింది గూడా పాకిస్తానేనని కాశ్మీర్ పై తమకుహక్కు కలదని వాదిస్తున్నదని రాష్ట్రపతి అన్నారు. కొన్ని సంవత్సరాలకితం కాశ్మీర్‌లో భార

# డిసెంబర్ 11 న ప్రధానికి ఘనస్వాగతం

నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాదీ, డిసెం 8

ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి డిసెంబరు 11 వ తేదీ ఉదయము పది గంటలకు బేగంపేట విమానాశ్రయంలో దిగినప్పుడు ఆయనకు గొప్పస్వాగతము ఇవ్వాలని అంట నగర ప్రజలను నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ.రం సత్యనారాయణ విజ్ఞప్తిచేశారు. అదే సాయంకాలం 5 గంటలకు ప్రధాని ఫతేమైదాన్ బహిరంగ సభలో పసంగించు సందర్భాన వేనకువేలు ప్రజలు అన్నటికి హాజరుకావాలని కూడా ఆయనకోరారు. పాకిస్తాన్‌తో సంఘర్షణ తర్వాత ప్రధాని మన నగరాన్ని సందర్శించడం ఇదే మొదటి సారి.

హైదరాబాద్, వాగార్జునసాగర్, శ్రీశైలం హైదరవరము విశాఖపట్నాలలో ప్రధానికి ఇచ్చోండమైన స్వాగత మివ్వాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సంఘము తమ కార్యకర్తలను, మూడు విశ్వవిద్యాలయాల విద్యార్థులను అభ్యర్థిస్తూ ఒక ప్రకటన చేసింది.

ప్రధాని శ్రీ శాస్త్రి 11 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు రాజ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెసు ప్రతినిధి బృందాన్ని కలుస్తారు. వ్యవసాయ కృషిలోను ఉత్పత్తి విషయములోను రయితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రతినిధి బృందం ప్రధానికి వివరిస్తారు.

ప్రధాని బేగంపేటవిమానాశ్రయం నుండి తంబి సమాచార కార్యాలయం జంక్షన్, సర్దార్ పటేల్ రోడ్, రాష్ట్రపతిరోడ్, ట్యాంక్ బండ్, సెక్రటేరియటురోడ్డు, ఖయిరతాబాద్ ద్వారా రాజ్ భవన్ చేరుకుంటారు. ఆ సాయంకాలం ఆయన వాంపల్లి, గాంధీభవన్, మొజంజాహీమార్కెటు, అబిడ్ రోడ్ల మీదుగా ఫతేమైదాన్ చేరారు.

ప్రధాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె ఇబ్రహ్మానందరెడ్డి ఆయనవెంటనుంటారు. డిసెంబరు 11వ తేదీ రాత్రి 8-30 గంటలకు ముఖ్యమంత్రి ప్రధానితో ఒక ప్రత్యేక విమానంలో నాగార్జునసాగర్ వెళ్ళుతారు. అచ్చట నుండి మరునటి దినం ఉదయం 10-30 గంటలకు రాజమహేంద్రవరం వెళ్ళి అక్కడ నుండి విశాఖపట్నం చేరుతారు. 13వ తేదీ ఉదయం రాణీ చంద్రమణిదేవి బాలల ఆస్పత్రికి, వికలాంగులకు పునరుద్ధరణ శిక్షణానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

ముఖ్యమంత్రి 13వ తేదీ సాయంకాలము హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

దక్షిణాది రాష్ట్రాలలోని ఆహార పరిస్థితిని చర్చించి, నిర్మాణాత్మక నిర్ణయాలు తీసికొనుటకు డిసెంబరు 11వ తేదీన ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం హైదరాబాదులో జరుగనున్నట్లు ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక సభలో ప్రకటించారు.

మద్రాస్‌లో వర్షాలు పడుతున్నందుకు ఆహార మంత్రి తమ సంతృప్తిని వెలిబుచ్చారు. బియ్యము కొరత యేర్పడింది గనుక బియ్యం తినేవారిని ముఖ్యంగా కేరళ రాష్ట్రవాసులు అవసరమైనదానికన్న తక్కువ బియ్యాన్ని తినవలసి వుంటుందని ఆహార మంత్రి హెచ్చరించారు.

# వైద్యశాస్త్ర పురోభివృద్ధి

వైద్య విజ్ఞానంలో నూతన శాఖ అయిన మూత్రపిండశాస్త్రము (నెఫ్రాలజీ) 1950దశాబ్దంలో ఉనికిలోకివచ్చిందని చెప్పవచ్చు. మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులనుగురించి ఆశాస్త్రం పరిశీలనలు జరుపుతుంది. ఆ దశాబ్దములోనే కృత్రిమమూత్రపిండం తయారు చేయబడింది. సోవియట్ యూనియనులో ఆ పరికరాన్ని మొట్టమొదట ఉపయోగించినది మాస్కో వైద్యశాలలోనే 1960-62లలో మాస్కో, లెనిన్‌గ్రాడ్, కిషినెవ్ మొదలయిన నగరాలలోని ఆస్పత్రులలో ఈ కృత్రిమ మూత్రపిండ శాఖలు నెలకొల్పబడ్డాయి.

అసలు ఈ మూత్ర పిండ శాస్త్రము ఒక ప్రత్యేక శాఖగా ఎలా ఉద్భవించినదో కొంచెం చెబుతాను. పూర్వము మూత్రపిండ వ్యాధులకు ఆహార నియమాన్ని పాటించడం ఒక్కటే చికిత్సగా పరిగణింపబడేది. తరువాత మందులను ఉపయోగించడం, శస్త్రచికిత్సలు చేయడం ప్రారంభమయింది. వైద్యశాస్త్రం అభివృద్ధిచెంది రోగ నిర్ణయంలోను, చికిత్సలోనూ కొత్త పద్ధతులు రావడంతో ఏ వ్యాధిని మందులతో నయం చేయవచ్చునో ఏ వ్యాధికి శస్త్ర చికిత్స అవసరమో తెలుసుకొనగల్గుతున్నాము. ఉదాహరణకు ఇటీవలి వరకూ మూత్రపిండ, ఉదయవ్యాధి శస్త్ర చికిత్సద్వారా వాటినితొలగించడముకన్న మరో చికిత్సలేదని భావించేవారు. ఇప్పుడా వ్యాధిని మందులతోనే పూర్తిగా నయంచేయగల్గుతున్నాము.

మూత్రపిండాలు చేసేపనిఏమిటి?

శరీరంలో మూత్రపిండాల పాత్రను గురించి మన భావాలనిప్పుడు పూర్తిగా మార్చుకొనవలసి వస్తోంది. శరీరంలో మూత్రపిండాలు విసర్జన అవయవాలు మాత్రమేనని ఇంతకు ముందు మనము భావించేవాళ్ళము. ఇటీవలి పరిశోధనల వల్ల మూత్రపిండాలు శరీరంలోని అనవసర పదార్థాలను విసర్జించే పనిని మాత్రమేగాక శరీర వ్యాపారాన్ని క్రమబద్ధంచేసే పనినికూడా చేరవేరుస్తాయని తెలిసింది శరీరపు కార్యకలాపాలకు నీరు, మాంసకృత్తులు, రక్తంలో లవణాలు జీవకణాలలోఉండే ఇతర ద్రవాలు నిర్దిష్టమయిన పాళ్ళలో ఉండాలి. ఇక్కడే మూత్రపిండాలు నిర్వహించేపాత్ర మనకి తెలుస్తుంది. అవి ఆ పదార్థాలను సరియైన పాళ్ళలో ఉంచుతాయి. ఏకారణంచేతనయినా మూత్రపిండాల పనికి అవరోధము కలిగితే రక్తపు పోటు ఎక్కువ అవుతుంది. మూత్రపిండాలను కలవరపరిచే కారణాలను తొలగిస్తే రక్తపు పోటు మామూలు స్థితికి వస్తుంది. మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధుల వల్ల రక్త హీనత కూడా సంభవిస్తుంది. మూత్రకోశం చేసేపనీ, మూత్ర పిండాలు చేసేపని వేరు వేరు అని అనుకోడానికి వీలులేదు. ఈ రెండింటిలో ఏది సరిగా పనిచేయకపోయినా రెండవదికూడా దెబ్బతింటుందని రుజువైంది.

సోవియట్ దేశంలో మూత్రపిండ శాస్త్రం బాగా అభివృద్ధి చెందుతోంది.

అనేక వైద్యశాలలలో రోగులమూత్రపిండాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిఫలితముగా చాలా రకాల మూత్రపిండ వ్యాధులకు కొత్త చికిత్సా పద్ధతులు కనిపెట్టబడుతున్నాయి.

కృత్రిమ మూత్రపిండాలు

రోగి మూత్రపిండాలు దెబ్బతిని, వైద్యుడు ఏమీ చేయలేని పరిస్థితిలో కృత్రిమ మూత్రపిండాలు ఆరోగిని కాపాడుతున్నాయి. శరీరములోని సహజ మూత్రపిండాలకు చికిత్సచేసి వాటిని తిరిగి మామూలుస్థితికి తీసుకువచ్చేటంతవరకూ యీ కృత్రిమ మూత్రపిండాల సహాయంతో రోగిని బ్రతికించి వుంచవచ్చు. వీటి ఉపయోగమువల్ల సాధించినఫలితాలను గురించి సోవియట్ వైద్య పత్రికలలో చాలా వ్యాసాలు ప్రచురింపబడుతున్నాయి. అవన్నీ వివిధ వైద్యుల అనుభవాలను వివరిస్తున్నాయి. మూత్ర పిండాలకు సంబంధించిన రోగాలను నిర్ణయించడములో సోవియట్ వైద్యులు అవలంబించే ఒక కొత్తపద్ధతి ఇది. రోగి యొక్క మూత్రపిండంలోని రక్త నాళాలలోకి రేడియోధార్మికతనుచొరబడనీయవచ్చాన్ని ఇంజెక్షను చేసి ఎక్స్-రే ఫొటోద్వారా అది రక్తంతో పాటు ఎలా ప్రయాణిస్తోందో పరిశీలిస్తారు ఈ ప్రయోగం మూలముగా రోగి మూత్రపిండాలలో ఏ భాగము దెబ్బతిన్నదో వైద్యునికి స్పష్టముగా తెలుస్తుంది. ముఖ్యంగా శస్త్రచికిత్స విజయానికి ఇది ఎంతో సహాయపడుతుంది.

కొత్త చికిత్సా పద్ధతులు

మూత్రపిండశాస్త్రజ్ఞులు కనిపెట్టిన విషయాలు వాటికిసంబంధించిన చాలా వ్యాధులను నయంచేయడానికి అవకాశము కలిగిస్తున్నాయి. అనేకకొత్త చికిత్సా పద్ధతులు అవలంబింపబడుతున్నాయి. ఉదాహరణకు మూత్రపిండాలవాపు ఎలా సంభవిస్తుందో ముందు తెలుసుకోడం మూలముగా దాని చికిత్సకు కొత్త పద్ధతులు కనిపెట్టబడ్డాయి. సోవియట్ దేశములో ఆవ్యాధి ఇప్పుడు చాదావు 88 శాతం నయంచేయబడుతోంది. ప్రత్యేకించి గత 5 సంవత్సరాలలోనూ ఎక్కువ విజయాలు సాగింపబడుతున్నాయి. పుట్టుకతో సంభవించే మూత్రపిండాల వాపును నిరోధించడములో కూడా కొత్త పద్ధతులు కనిపెట్టబడ్డాయి.

మూత్రపిండశాస్త్రం ఉనికిలోకివచ్చి కొలది సంవత్సరాలే అయినా త్వరితగతిని అభివృద్ధిచెందుతోంది. దానిపై ఇప్పటికే చాలా విలువైన పుస్తకాలు వెలువడ్డాయి. ఆస్పత్రులలో పనిచేసే డాక్టర్లే కాగనిర్ణయ శాస్త్రజ్ఞుల, పరిశోధకుల, జీవరసాయన శాస్త్రజ్ఞుల సన్నిహిత సహకారంతో అది ఇంకా త్వరిత గతిని అభివృద్ధి అవుతుందని ఆశిస్తున్నాను.

# కానరీ ద్వీపములో విమాన ప్రమాదం: 32 మంది మరణం

శాంతాక్రజ్ (టెనెరిఫ్), డిసెంబర్ 8

ఇప్పటి లాస్‌రోడ్యు విమానాశ్రయమునుండి బయలుదేరిన స్పెయిన్ ప్రయాణీకుల విమానం కొద్ది సేపటికి పర్వతాగ్రానికికొట్టుకునికూలిపోయింది. తత్ఫలితంగా అందులోని 32 మంది ప్రయాణీకులూ మరణించారు.



# హైదరాబాద్-ఎ

శుక్రవారం డిసెంబర్ 10

(405.మీ 740 కిలో సై)

ఉ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 బృందగీతి 7-30 గాంధీమార్గం (విజయవాడ నుండి రిలే), 7-45 గోవిందరావ్ దంతాలే ఖయాల్, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 వి-ఎస్- అనంతరావు: వీణ, 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 చిత్రసీమ, 2-10 ఉ-వా, 2-20 సవైగంధర్వ, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానికప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-50 పద్యపఠనము. 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం. 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 దీక్ష, ధరలు, 7-30 హైదరాబాద్ ఎ వరె, 8-50 పార్లమెంటులోనేడు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్యనందిని చరిత్రకెక్కని కథలు ప్రసంగం: నిడదవోలు వెంకటరావు, 9-45 గోవిందరావ్ దంతాలే: ఖయాల్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

# హైదరాబాదు-బి

(89.42 మీ (8355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాదు ఎ వరె, 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాదు ఎ వరె, 2-10 గానసుధ, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వరె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవరె. 7-30 జయభేరి (రూపకము). 7-45 కర్ణాటక సంగీత కచేరి (విజయవాడ నుండి రిలే), 8-50 హైదరాబాదు ఎ వరె, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 హైదరాబాదు ఎ వరె, 9-45 వి. ఎస్. అనంతరావు: వీణ, 10-30 హైదరాబాద్ ఎవరె, 10-35 ప్రసార సమాప్తి.

# విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 ప్రసారవిశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె-వా, 7-15 వాద్య సంగీతం, 7-30 గాంధిమార్గం. 7-45 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 హైద్రాబాద్ ఎవరె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 రాష్ట్రగానం, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి 1-30 అం-వా 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాద్ ఎ వరె, 6-00 అం-వా, 6-05 హైదరాబాదు ఎవరె 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-30 జయభేరి (రూపకం) (హైదరాబాద్ నుండి రిలే). 7-45 శ్రీరంగం గోపాలరత్నం ఎస్. పిహెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, కె. హనుమంతరావు: మృదంగం, 8-50 పార్లమెంటులో నేడు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతము, 9-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే), 9-45 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

# భారతీయ విద్యాభవన్ వారి పరీక్షలు

జనగామ, డిసెం 8

జనగామ కేంద్రమున అక్టోబరు 1965న జరిగిన భారతీయవిద్యాభవన్ వారి సంస్కృత పరీక్షలలో ఈ దిగువ నంబర్లుగల వారు ఉత్తీర్ణులయిరి.

1. బాలబోధ: విశేష యోగ్యత: 3189 3296 మాత్రము.

ప్రథమశ్రేణి: 3244 56 67 మాత్రము-

ద్వితీయశ్రేణి: 3194 95 97 98 3207 12 14 23 26 30 33 35 నుండి 38 40 46 75 76 77 79 86 87 94 3303 5 11

తృతీయశ్రేణి: 3192 3200 1 4 8 9 11 13 15 17 20 నుండి 22 24 25 27 38 39 41 42 45 47 53 నుండి 55 58 నుండి 60 63 నుండి 66 68 71 72 73 81 82 83 85 88 89 91 92 67 99 3308 నుండి 10 మాత్రము.

2. ప్రారంభ విశేష యోగ్యత: 4008 మాత్రము

ప్రథమశ్రేణి: 4020 27 33 40 మాత్రము.

ద్వితీయశ్రేణి: 4012 19 24 29 31 38 మాత్రము

తృతీయశ్రేణి: 4022 23 26 30 39 మాత్రము.

3. ప్రవేశ: విశేషయోగ్యత: లేదు.

ప్రథమశ్రేణి:- లేదు.

ద్వితీయశ్రేణి: 1748 51 52 మాత్రము

తృతీయశ్రేణి: లేదు.

ఉత్తీర్ణ పరీక్షార్థుల ప్రమాణ పత్రములు 30-12-1965 వరకు కేంద్రములకు పంపబడును.

రానున్న పరీక్షలు: 26. 27 ఫిబ్రవరి 1966న జనగామ కేంద్రమున సంస్కృత పరీక్షలు జరుపబడును,

30-12-65 వరకు పరీక్షార్థులు పరీక్షఫీజు చెల్లించవలయును.

# కింగ్‌స్టన్‌లో జరిగే కామన్‌వెల్తు ఆటల పోటీలు

దాదాపు 4 దేశాలు పాల్గొంటవి

లండన్, డిసెం 8

జమైకా, కింగ్‌స్టన్‌లో వచ్చే జులైలో జరిగే యెనిమిదవ యెంపైర్ అండ్ కామన్‌వెల్తు ఆటల పోటీలలో దాదాపు 40 దేశాలు పాల్గొంటవి. ఆఖరి రోజున ఐదుజట్లు మార్చ్‌పాస్టు చేస్తవి- వీరి వెంట వరుసగా వాహకులు నడుపుతారు. మొదటి మూడు జట్లలో బంగారు పతకాలను గెలుచుకున్నవారూ, వెండి పతకాలను గెలుచుకున్నవారూ, కాంస్య పతకాలను గెలుచుకున్నవారూ ఉంటారు. తరువాత జట్టులో పోటీలలో పాల్గొనిన వివిధ దేశాల క్రీడాకారులూఉంటారు. వారి వెనుక వరుసలో జడ్జీలూ, రిఫరీలూ, ఆయాదేశాల ప్రతినిధులూ, తదితర అధికారులూ ఉంటారు.

1970 లో కామన్‌వెల్తు ఆటల పోటీలను తన దేశంలో నిర్వహించదలిచే దేశం వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 4 లోగా దరఖాస్తు చెయ్యాలి. 1960 లో యీ పోటీలను తన దేశంలోనిర్వహించే అవకాశాన్ని స్కాట్లెండ్ కోల్పోయినది. 1970లో కామన్‌వెల్తు ఆటల పోటీలను తన దేశములో నిర్వహించాలని స్కాట్లెండ్ గట్టిగా అభిలషిస్తున్నది. యెథ్లెటిక్ పోటీల నిర్వహణకు కొత్త స్టేడియమ్‌ను నిర్మించే విపుల సన్నాహాలు ఎడింబరోలో ఇప్పటికే జరిగినవి. ఈత పోటీలూ బాడ్మింటన్ పోటీలూ, బరువు యెత్తడంలో పోటీలూ, సైక్లింగ్, ఫెన్సింగ్, బాక్సింగ్ పోటీల వంటివి కూడా యెడింబరోలో జరుగుతవి.

# ఈజిప్టులో నాజర్‌ను కూలద్రోయుటకు కుట్ర

చైనా ప్రోద్బలముతో జరిగినట్లు వివరణ

కైరో, డిసెంబర్, 8

అరబ్ రిపబ్లిక్‌లో నాజర్ ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు పెకింగ్ ప్రోద్బలముతో రహస్యకమ్యూనిస్టుపార్టీ ప్రయత్నించింది. ఇద్దరు రిటైరైన సైనికోద్యోగులతో సహా మొత్తము పదకొండుగురు ఈకుట్రలో పాల్గొన్నట్లు నేరమారోపించ బడినదని న్యాయశాఖామంత్రి ప్రకటించారు.

వీరిపద్ద పెకింగ్ రాయబార కార్యాలయమునుండి వచ్చిన రహస్య పత్రాలు కూడా పట్టుబడినట్లు తెల్పారు

ఈఉదంతము బైటికి పొక్కగానే, ఈజిప్టులోని చైనా రాయబారిని వారి ముఖ్య సహచరులను చైనా స్వదేశానికి పిలిపించినట్లు తెలుస్తున్నది.

## 26 వ సంయుక్త వారం





ఆటలు: 2-00, 6-00, 9-45.

మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

నేటి రాత్రి

అసమాన నటనానైపుణ్యాన్ని ప్రదర్శించిన చిత్రం

ప్రైడ్ ఆఫ్ ఆసియా ఫిల్మ్స్:

"సాత్ సముందర్ పార్"

శా॥ దారాసింగ్, అమిత, జోగిందర్, శామ్‌కుమార్, కమల్ మెహర, ఉల్హాస్.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్

సంగీతం: చిత్రగుప్త

రాయల్ హైదరాబాద్ | ప్రకాశ్ హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

10-12-65 నుండి

మనోహర్- సికింద్రాబాద్

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేడే ఆఖరి రోజు

శివశక్తి మూవీస్:

పక్కలో బల్లెం

(తెలుగు)

నిర్మాత: డి. బి. నారాయణ

దర్శకత్వం: యస్. ఆర్. పుట్టన్న

సంగీతం: కోదండపాణి

ప్రభాత్ హైదరాబాద్ | మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

రేపటినుండి:

రాహత్ ముషీరాబాద్ | సత్యటాకీస్ అల్వాల్

-ఈస్టిండియా రిలీజ్

4వ సంయుక్త వారం

ప్రేక్షకుల తన్మయతల తేనే పాటలతోనిండిన ప్రణయ గాథాచిత్రం

ఫిల్మాలయ సమర్పించు రోనోఫిల్మ్స్:

తూహి మేరి జిందగి

శా॥ 5- నూతననటులు: దేవ్ ముఖర్జి, నివేదిత, సలోమి, దర్శన్, లతాసిన్హా, అమర్, జాగిర్దార్.

నిర్మాత: ఎస్. ముఖర్జి

రచన, సంగీతం: దర్శకత్వం: రానోముఖర్జి

అశోక్- హైదరాబాద్

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

నేటి రాత్రి | నేటి రాత్రి

శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:

శ్రీసింహాచల క్షేత్ర మహిమ

(తెలుగు)

(వరాహనరసింహస్వామి మాహాత్మ్యం)

శా॥ కాంతారావు, రేలంగి, చలం, రాజనాల, నాగయ్య, కృష్ణకుమారి, గిరిజ, ఇ. వి. సరోజ,

దర్శకత్వం: వి. వి. ప్రసాద్

సంగీతం: టి. వి. రాజు

కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

లక్ష్మి-వరంగల్ | ప్రభాత్-నిజామాబాద్

—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

10 వ సంయుక్త వారం

అంజలీదేవి సమర్పించు: సన్నీ ప్రదర్శ వారి:

సతీ సక్కుబాయి

శా॥ అంజలీదేవి, రంగారావు, గుమ్మడి, కాంతారావు, రేలంగి, సూర్యాకాంతం, గిరిజ,

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

సంగీతం: ఆదినారాయణరావు

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

భారత్ టాకీస్- మహబూబ్‌నగర్

శ్రీనివాసమహల్- ఖమ్మంమెట్

అశోక్- నిజామాబాద్

—వాణి రిలీజ్

క్రొత్తది!

తలనొప్పా? రొంపా? ఫ్లూ?

అవెదన్®

aveedan | అవెదన్

అద్భుతమగు 'ఎపెప్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును






అవెదన్ ఆదునాతన మైనది. దీనిని వాడి చూడండి. తల నొప్పి, ఒళ్ళు నొప్పి, కండరముల నొప్పి, రొంప, ఫ్లూ మరియు జ్వరాలతో సంబంధ రోగాలలోను శీఘ్రమైన, చాలా సమర్థంగా నిజానికు అవెదన్ స్క్విబ్ వారిచే తయారైన ఐనది.

అవెదన్ సాటిలేనిది! ఇది అద్భుతమగు ఎపెపెతో సురక్షితముగా, శీఘ్రముగా, ప్రభావముగా బాధను నివారించు ఇతర ఔషధములను కలిపి ఉపయోగ పరుచబడినది.

అవెదన్ విరహితమైనది, ప్రభావమైనది, అలవాటు అవనిది, తక్షణము స్వీకరించుటకు వీలైన బాడ వివారిణి.

మోతాదు 1-2 బిళ్ళలు

బిళ్ళకు ఇంచుమించు 3 పైసలు మాత్రమే!

అవెదన్®

squibb®

సారాబాయి కెమికల్స్

నిబంధనలతో పనిచేయును- విశ్రాంతి గంటల కొలది వుంచును!

® ఎస్. పి. కి వారి ట్రేడ్‌మార్కు

ట్రేడ్ మార్కు దీని సమర్థనలకు కే.కె.ఎస్ ఇ పైచెప్పు ఉపయోగకరము


## 12 వ వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ఇల్లాలు

(కలర్ బ్లాక్ అండ్ వైట్)

దర్శకత్వం, పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాదు

సంగీతం: కె. వి. మహదేవన్

శా॥ నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, వాసంతి, చలం, ప్రభాకరరెడ్డి, చదలవాడ.

సెలెక్ట్- (బొల్లారమ్)

ఆటలు: 2-30, 6-00, 9-30

రాహత్- (ముషీరాబాద్)

ఆటలు: 6-00, 9-30

మరియు

తీరంధాజ్ (కరీంనగర్) | శ్రీ కృష్ణా (సూర్యాపేట)

వెంకటలక్ష్మి-ఖమ్మంమెట్

తదుపరి మార్పు:

శ్రీ రామ-కొత్త గూడెం

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

## 9 వ సంయుక్త వారం

రామానంద్ సాగర్ వారి:

ఆర్జూ

(ఈస్టుమన్ కలర్)

సంగీతం: శంకర్ జైకిషన్

శా॥ రాజేందర్ కుమార్, పాధవ, విరోజ్ ఖాన్, నజీమా,

జమ్‌ఖుద్- హైదరాబాద్

ఆషా- కాలిబండ

మినర్వా- హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00 9-30

ప్రభావ చిత్రం ప్రారంభం: 2-30, 6-00, 9-30

మరియు స్టేట్ బారంగాబాద్

లక్ష్మి- గుల్బర్గా

-పూర్ చంద్ అండ్ బదర్స్ రిలీజ్

# మీ దంతములు తెల్లగాను మరియు చిగుళ్ళు ఆరోగ్యవంతముగాను వుండుటకు

# బైద్యనాథ్

ఎరుపురంగు పండ్లపొడినే వాడండి

బైద్యనాథ్ ఆయుర్వేద్ భవన్ ప్రైవేట్ లి.
నాగ్‌పూర్.


## ప్రకటన

పని పేరు:- త్రైన్నా వాటర్ సప్లయి పథకం 2,08,800 గ్యాలన్లు వట్టే గ్రౌండ్ లెవెల్ మేసొనరి సర్వీసు రిజర్వాయర్ నిర్మాణం.

పైన పేర్కొన్న పనికి టెండర్లు స్వీకరించే ఆఖరు తేదీని 29-11-65 నుండి 10-12-65 వరకు పొడిగించబడింది. టెండర్లు 10-12-65 సాయంత్రం 4-0 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రం 4-30 లకు తెరువబడును. టెండర్ డాక్యుమెంట్లు 7-12-65 వరకు అమ్మకానికి లభించును.

(సూపరింటెండింగ్ ఇంజినీర్)

ఆర్.డబ్ల్యు.ఎస్. రీజినల్ కమిటీ వర్క్స్ సర్కిల్-హైదరాబాద్.


## 24 వ ఆంధ్ర నాటక కళాపరిషత్తు

నాటక - నాటిక పోటీలు

డిసెంబరు 9 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు

రవీంద్ర భారతిలో

ఈ రోజు కార్యక్రమం

ఉదయం 10.30 గం॥ లకు ప్రారంభోత్సవము

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిగారిచే జరుపబడును

నాటకాలు: (1) నిజం (2) పట్టాలు తప్పినబండి నాటికలు:
(1) ఇంటిదొంగలు (2) ఉలిపికట్టె, దశరథ ఏకపాత్రాభినయం
గవర్నమెంటు మ్యూజిక్ కాలేజి విద్యార్థినులచే నృత్యప్రదర్శన మొదలగునవి

రేట్లు: సీజన్: రూ. 25/- 15/-
ప్రతిరోజు: రూ. 5/- 3/- 2/-

ఫోన్: 34676.



ప్రేక్షకులచే తియేటర్లు నిండిపోవుచున్నవి...

దీపక్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

# ఆడబ్రతుకు

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి
పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ
మాటలు: ఆచార్య ఆత్రేయ
తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, శాంతారావు, దేవిక, పద్మనాభం, గీతాంజలి.


Edited printed and published by N. Narotham Reddy M.A. at the Golkonda Pattika Ltd Hyderabad A. P.

## సాంఘిక భద్రత ద్వితీయ సమావేశం

డిసెంబరు 18న ప్రధానమంత్రిచే ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 8

ఆసియా దేశాలలోనూ, పసిఫిక్ దీవులలోనూ సాంఘిక భద్రత ప్రాధాన్యము గురించి చర్చించేందుకు ఉద్దేశించిన ఆసియా, పసిఫిక్ దీవుల ద్వితీయ ప్రాంతీయ సమావేశము న్యూఢిల్లీలో ఈనెల 18వ ప్రారంభమై 18వరకు జరుగుతుంది. ప్రధానమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. వ్యాయ, సాంఘిక భద్రతా శాఖల కేంద్ర మంత్రి శ్రీ అశోక్ కె. సేన్, సమావేశానికి వచ్చిన ప్రతినిధులకు స్వాగతము చెపుతారు.

## రాష్ట్రంలోని పట్టణాల జనాభా

పారిశ్రామికాభివృద్ధిలేక మందకొడితనం

హైదరాబాదు, డిసెంబరు 8

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ ప్రాంతాలలో జనాభా 1951 సంవత్సరము దరువరి ఏలాటి పెరుగుదలలేక ఒక స్థాయికివచ్చి నిలిచిపోయిందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి.

ప్రభుత్వ జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం మొత్తము జనాభాలో పట్టణాల జనాభా 1951లో 17.42శాతం 1961నాటికి ఈ జనాభా .02శాతము మాత్రమే పెరిగింది.

పట్టణాలలో జనాభాపెరగక పోవడానికి ముఖ్యకారణాలు, పట్టణాల్లో ఉద్యోగాలు దొరకకపోవడము, పారిశ్రామికాభివృద్ధి లేకపోవడము. అభివృద్ధికి వచ్చుటకు తగు అవకాశాలు లేకపోవడమని తెలుస్తున్నది.

ప్రస్తుత జనాభా సర్వే ప్రకారము రాష్ట్రంలోని పట్టణాలలో జనాభా కొంతపెరుగుదల చూపగల్గునని దీనికి కారణము ఇప్పుడిప్పుడు హైదరాబాదు విశాఖపట్నం నగరాలలో పరిశ్రమలు అభివృద్ధిఅగుతున్నందువల్ల అని తెలుస్తున్నది.

వీటితోపాటు విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్ మొదలగు పట్టణాలలో కూడా పరిశ్రమలు అభివృద్ధి పొందినకాని అన్ని పట్టణాలు సరిసమానముగా అభివృద్ధి కాజాలవు.

పట్టణాలలో పరిశ్రమాభివృద్ధితో కూడా గృహ నిర్మాణ కార్యక్రమము అభివృద్ధికానియెడల ముక్కిపేటలు ఎక్కువ కాగలవనే భయమున్నది. మద్రాసు, మైసూరు, మహారాష్ట్రల్లో జరిగిన జనాభా లెక్కలను బట్టి ఆ రాష్ట్రాలలో తలసరి ఆదాయము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం కంటే ఎక్కువని తేలింది. కాబట్టి ఈ రాష్ట్రములో కూడా సాయశక్తులా కృషిచేసి విద్యుచ్ఛక్తి సరఫరా ఎక్కువ చేసికొని పారిశ్రామికంగా అభివృద్ధి పొందుటకు తగు ప్రోత్సాహాలు కలుగచెయ్యాలి.

## నోటీసు

మా క్లయింట్ శ్రీ కాటి శివయ్య (కలానిగూడా, సికింద్రాబాద్ నివాసి) సికింద్రాబాద్ మెట్టుగూడలో మెసర్స్ ఈడ రామస్వామి, నానం యెల్లయ్యలకు చెందిన ఇండ్లు నం. 12-7-252 మరియు 12-8-401 (పాత నంబర్లు 487, 488 లు) కొనుటకు అంగీకరించి బయానాఇచ్చియున్నారు ఈఇండ్లపై ఎవరికేని ఎట్టి హక్కు, యాజమాన్యం అధికారములు కలవేని ఈ నోటీసు వెల్వడిన పిమ్మట వారం దినాలలోగా ఈ దిగువ వారికి తెలియజరచవలెను. ఆ పిమ్మట క్రయ విక్రయములుపూర్తి చేయబడ్డట్టి అక్షేపణలు చెల్లనేరవు.

ఎం. రామమోహన్ రావు
అడ్వొకేట్
8242, బురుగుచెట్టి బజార్,
సికింద్రాబాద్, 8-12-1965

## సువర్ణావకాశం

ఫియట్. ఎంబాసడర్, ఆస్టిన్, హిందుస్థాన్, జీప్ మోటారు కార్లను గాని లేక బి. యస్. ఏ, వార్డన్, జేమ్స్ సి. జడ్., మ్యాచ్ లెస్, మోటారుసైకిళ్లను గాని మీరు అమ్మదలచిన లేక కొనదలచిన యెడల, దయచేసి సా॥ 4-00 గం॥ 8-00 గంటలలోపు ఈ క్రింది అడ్రసుతో సంప్రదించండి లేక నె 46886 కు ఫోన్ చేయండి.


ప్యారమౌంట్ సర్వీస్ సెంటర్
ఆటో మొబైల్ ఎడ్వర్టైజింగ్ అండ్ ఎక్స్‌పోర్ట్స్.

దారుల్ షఫా
ఇబాదత్‌ఖానా-ఏ-నూరుసేని,
హైదరాబాద్-(24)


# ఆంధ్ర నాటక రంగం

ఆంధ్రప్రదేశ్‌లో నాటకమూ రంగస్థలి కళా ఒకదానిలో ఒకటి చేతేతులు కలిపి ప్రత్యేక పద్ధతుల్లో ప్రవర్తిల్లివాయి. ఆ రెండింటినీ పండితులే రూపొందించారు. వారంతా సంస్కృత భాషలో నిధులు. అందులో కొందరు సాంప్రదాయిక ఆంగ్ల నాటక సమ్మోహన రీతుల్ని తీర్చిదిద్దుకొన్నట్టి వారు. ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రనటకులు సంగీతానికి రంగస్థలి కళకూ ద్వితీయస్థానం మాత్రమే యిచ్చారు, వారిముఖ్యాశయం యేమిటంటే తాము ప్రదర్శించే నాటకాన్ని సంపూర్తిగా అర్థం చేసుకొని దాని సందేశాన్ని రంగస్థలి మీద చాటడమే కాగా, దృశ్యాలంకరణలు కథావస్తువును మించిపోయేట్లు పటాటోపంగా వుండరుచేవారు గాదు. అంతేగాదు నాటక గమనానికి అడ్డు వచ్చేట్లో, దాని సూక్ష్మ చమత్కారరీతులకు విఘాతం కలిగేట్లో వాద్య సంగీతం ఉండేదికాదు. మహా అయితే అది రాబోయేదానికి మానసిక వాతావరణం సృష్టించడానికి మాత్రమే అనుమతించబడేది. అభినయంలో అతి అవేదీ వుండేదికాదు. గాత్రసంగీతము అభినయానికి అడ్డు రాకుండా, ప్రేక్షకుల దృష్టిని నాటకంనుండి మరల్చకుండా వుండేది. అభినయానికి నాటక ప్రదర్శనకి మాత్రమే ప్రాముఖ్యత యివ్వబడేది. అందువల్ల ప్రేక్షకులు నాటకంలోని ప్రతిమాటనూ చక్కగా వినగలిగేవారు. నాటక ప్రయోజనానికి యేమాత్రం దెబ్బతగిలేదిగాదు బళ్లారి రాఘవాచార్యులాంటి ప్రముఖ నటకులు సంగీతాన్ని సాంతం విసర్జించారు. కాని, మిగతావారు సంగీతాన్ని మానసిక భావాభివృద్ధికి ఉపయోగించారు. ఈ సందర్భంలో ఒకవిషయము చెప్పాలి. తెలుగుపద్యాలూ, సంస్కృత శ్లోకాలూ పాడడానికి చక్కగా తగివున్నాయి. వాటి బాణీలు భావప్రకటనకు అడ్డురావు. అంతేగాదు ఇతరభాషా అవరోధాలేమీ కల్పించవు. వారి భావాలలోనూ ఛందస్సులోనూ సహజమైన స్వరారోహణశక్తి మాధుర్య మూ గర్భితమైవున్నాయి. అందువల్ల ఉచిత రీతిని వాటికి సంగీతం జోడించితే అ సహజత్వమేమీవుండదు అయితే నాటక రంగంమీద సంగీతం అయుక్తమూ అసహజమూ కాదా అని కొంతమంది విమర్శకులు లేవనెత్తిన సమస్యను గూర్చి యిక్కడచర్చించడం అనవసరం. అది ప్రత్యేకముగా పరిశీలించవలసిన సమస్య. కాబట్టి, నాటక గమనానికి ప్రభావానికి అవాంతరం కలిగేట్లు సంగీతాన్ని ప్రవేశపెట్టి అదొక సంగీత కచ్చేరీలాగా వుండేట్లుచేయడం అర్థము లేని అయుక్తచర్యఅని ఆంధ్రనటకులకు పూర్తిగా తెలుసునని చెబితే సరిపోతుంది.

నాటక కర్త యొక్క నటుని యొక్క ధ్యేయ మేమంటే, విభిన్న వర్గాల వయస్సుల. చిత్తవృత్తులతో కూడుకొన్న ప్రేక్షకుల్ని పూహించుకొని వారి అభిరుచులకు కావలసిది అందించడం కాదు. నాటకకర్త, నటుడూ డబ్బుసంపాదనకోసం ఇతరుల్ని సంతృప్తి పరచడానికిగాక ముఖ్యంగా తమ కళాభావ ప్రకటనకై కృషిగావించారు. అయినప్పటికీ ప్రేక్షకులకు కేవలము సంతృప్తి కలిగించడమేగాక వారిఆనందానుభూతుల్ని ఉన్నతస్థాయికి గొనిపోయారు. నటులలోనము నాటకాలు వ్రాయబడలేదు. నటులు ప్రేక్షకుల కళాభిరుచుల్ని సంతృప్తిపరచడములోనూ వాటిని రూపొందించడంలోనూ తమ పాత్ర నిర్వహించారు. ప్రఖ్యాతిగాంచిన షేక్స్‌పియరియన్ నటుడు గారిక్ లాగా అందులో కొందరు రంగస్థలిమీద నటించగా ప్రశంసించారని చెప్పవచ్చు. అన్నిచోట్లకంటేనూ ఆంధ్రలో ఈదశ దీర్ఘకాలము వర్ధిల్లింది. ప్రపంచంలో రాజాలోట్ల సంగీతయావ కాలకూతదితర ఆడంబర రూపకాలకూ నాటకరంగము లొంగిపోయినట్లగుపించింది. తన కళకు తన జీవితాన్ని అంకితముచేసిన నటుడు ఆంధ్రలో గూడా ఆర్థిక చిక్కులవల్లా సీమాల రాకవల్లా జీవన్మరణ పోరాటము సాగించవలసి వచ్చింది. నటుడి ప్రాముఖ్యమునూ నాటకరంగ ప్రాముఖ్యతనూ సినిమా రంగం ఎన్నడూ తొంగించలేదు సినిమా ప్రొడ్యూసరూ డైరక్టరూ కథకుడుకీ నటుడికీ తమ యష్టంచిన ఆదేశాలు యిచ్చే హక్కు తమకున్నదని అనుకొంటారు. వారు ఎటు ఆడిస్తే అటు ఆడాలి. పెద్దపెద్దలాభాలు తీయడము కోసము ఫిల్ములు తయారుచేయబడతాయి. తర్వాత, ఆఫిల్ములు యే స్థాయికి చెందివాసరే. కొంతకాలానికి బూజుపడతాయి. కాలంవిధించే పరీక్షకు అవి తట్టుకొని నిలబడలేవు. ఈనాటి అమేచూర్ నటుడుగూడా అలాగే తనకు తగినట్లు నాటకాలు వ్రాయబడాలని కోరతాడు.

నాటకరంగంలో ఓడదశ ఆరంభం కావడంవల్ల, ప్రదర్శించడానికి అంతగా పనికిరానినాటకంవల్ల, సినిమాయేమీవు దదనే భావానికి దారితీసింది. ఏతే నాటకం అనేది ఒక సాహితీరూపంగా వుండతగదా అనే ప్రశ్న ఆలోచించతగినది. కాళిదాసు, భవభూతి, షేక్స్‌పియర్ వంటి ప్రముఖ నాటకకర్తల సాంఘిక నాటకాలు యీ నాటికీ పఠించబడుతున్నాయి. ప్రయోజనకరంగా వున్నాయి. ఈ వాడు వాటిని అంతగా ప్రదర్శించకపోయినా వాటి కళా కాంతులు క్షీణించలేదు. బహుశా పటులెవరూ శేరనే భావంతో గ్రంథకర్తలు నాటకరూపాన్ని పూర్తిగా ఎందుకు విసర్జించారో తోచడం లేదు. అన్నట్లు కాను ప్రసిద్ధ "కాంప్బెల్ ఆగనిస్టీజ్" అనే నాటకం ప్రదర్శనకోసంగాక పఠనకోసమే ఉద్దేశింపబడిందని మిల్టన్ మహాకవి అన్నాడు. సాహితీ ఖండముగా నాటక రూపానికి వొక ప్రత్యేకస్థానమూ, సమ్మోహనశక్తి వున్నాయి. ఒక పెద్దకథ నాటకరూపములో కొద్ది సజీవ దృశ్యాల్లోకి ఇమర్చబడుతుంది. మామూలు వివరాలు వదిలివేయబడతాయి. సజీవ విషయాలు నిస్పష్టంగా చూపబడుతాయి. మానవ ప్రకృతిలో నూ ప్రవర్తనలోనూ వున్న విభిన్నత్వమూ శ్లేష్మత్వమూ దాని సంభాషణల్లో ద్యోతకం చేయబడతాయి. నాటక పాత్రల తత్వాలు త్వరగా బయల్పడతాయి. కథ ఎత్తుగడా, సమస్యా, భావ ఉద్రిక్త జాతోహాలా మిశ్రమమై మిళితమై త్వరితగతిని తెలుపడుతుంటాయి. అది యితర సాహితీరూపాల్లో యేమంత సాధ్యమయే సంగతికాదు. నాటకరూపం అగాధం, దాని పరిశీలము అనంతరం. అది ప్రదర్శించబడకపోయినా అది తదితర సాహితీ రూపాలకంటే ఎక్కువ 'దృశ్య' రూపం. సాహిత్యంలో నాటకప్రాముఖ్యమును గుర్తించడానికి ఇతరసాహితీ రూపాల పాఠశాస్త్రాన్ని కించపరచవలసిన అగత్యంలేదు. నాటకరంగంలోని ఆధునిక లోపాలవల్ల ఒక నాటకము ప్రదర్శనయోగ్యము కాదనే సందేహముతో దాని నొక సాహితీరూపంగా గుర్తించడానికై నిరాకరించడానికి ఏ కారణమూ లేదు. నాటక రంగంలోని ప్రస్తుతదశ ఎక్కువకాలం నిలవదనీ అన్ని కాలాలకూ పనికివచ్చే నాటకం వ్రాసినట్లయితే అది ప్రస్తుతం ప్రదర్శించబడకపోయినా భవిష్యత్తులో దానికి గుర్తింపు రావచ్చునని అనుకోవడం విడ్డూరమేమీ గాదు. 'కాలోహ్యయం నిరవధి ర్విపులాచపృథ్వీ' కాలం అనంతము, భూమి సువిశాలం.

ఇకను ఆలోచించవలసిన మరో విషయమేమంటే నాటక కథావస్తువు, అయితే కథగాక కథా కథనం ముఖ్యం. అంతేగాదు, రాజకీయాలనేవి అసలు కథావస్తువుగా పనికిరావనే భావంగూడా వొకటివుంది. బహుశా యిది బ్రిటిష్ పరిపాలనవల్ల ఏర్పడి వుండవచ్చు. కాని, ఆభావం ఆచరణలో నిజమైనదికాదని తేలిపోయింది మహాకావ్యాలైన రామాయణ మహాభారతాలకు కేవలం రాజకీయాలనుండేగాక సమకాలిక రాజకీయాలనుండి వాటి కవులు కథను సంగ్రహించారు. కాగా, విశేషమేమిటంటే మహాభారత గ్రంథకర్త యిన వ్యాసుడు ఆ కావ్యములో వొక పాత్ర. అలాగే, రామాయణము రాసిన వాల్మీకి "ఉత్తరకాండ" లో ప్రముఖపాత్ర నిర్వహించాడు. అంతేగాదు. గత ప్రపంచయుద్ధంలో వొక ముఖ్యుడైన చర్చిల్ ఆంగ్ల సాహిత్యములో ప్రముఖస్థానము సముపార్జించాడు. అతడికివచ్చిన నోబెల్ బహుమానము చరిత్రకు గాక సాహిత్యానికి వచ్చింది. బయ్యపదంగా ప్రదర్శించబడిన కొన్ని చారిత్రాత్మక నాటకాల ఇతివృత్తం గత కాలపు రాజకీయాలనుండి గ్రహించబడిందనే సంగతిని మామూలుగా మరిచిపోవడం జరుగుతుంది. గతించిన చరిత్రకు దూరంగా వుండడంవల్ల రచయితనువాయానంగా నిష్పక్షపాతబుద్ధితో ఆయా సంఘటనల్ని వ్యక్తుల్ని అర్థంచేసుకో గలుగుతాడు కాని సమకాలికసంఘటనలు అతనికి అగమ్యగోచరంగా ఉన్నాయి. ఇక రెండవ సంగతేమంటే రచయిత, అందులో నాటకరచయిత, సమకాలిక సంఘటనలనూ వ్యక్తులనూ తన కలములో చిత్రించాలంటే అతడికి నిజాయితీ బుద్ధి, నిర్భయత్వమూ వుండాలి పిరికితనంలోనూ, పచ్చిమోసములోనూ, ఇచ్ఛకాల బుద్ధిలోనూ ఉన్నత సాహిత్యము ఎన్నడూ ఉత్పన్నంకాలేదు రచయిత అనేవాడు పైపై మెరుగులూ అట్టహాసాలూ చూసి మోసపోకూడదు. అతనినిశిత దూరదృష్టి అతడికి వుండాలి. తన కదలోని పాత్రల సుగుణాన్ని దుర్గుణాల్నిగూడా చూడగలిగిన నిర్లిప్తత అతడికుండాలి అంతేగాదు. నిజమైన కథానాయకుల్ని ఎన్నుకునే మనోదృష్టి ధైర్యమూ గూడా వుండాలి.

ఉన్న ఇబ్బందుల్ని తగ్గించి చెప్పకుండా అసలు వాస్తవాన్ని గమనించి వొక విషయాన్ని మనం గుర్తించితీరాలి. భారతదేశ చరిత్రలో అత్యంతప్రాముఖ్యం గల్గిన సంఘటన జరగడం మనలో చాలామందిమి చూశాం. దానిసత్యం, పాత్రత్వం అనే రెండు యుగాల్ని చూడగలిగాం. ఆ కథావస్తువు సాహిత్యానికేగానీ, అందులోనూ ముఖ్యంగా నాటకానికి గానీ, ఉపయోగిం చకపోవడమ టూ ఉండదు.

## శ్రీ బి. రాజభూషణరావు

## డెహ్రాడూన్‌లో సైనిక వసతి వాడ

న్యూఢిల్లీ, డిసెం 8

డెహ్రాడూన్‌లోని సైనిక వసతి వాడలో సుమారు ఒక వెయ్యి ఖాళీ స్థలాలు. విక్రయానికి సిద్ధముగా వున్నాయి. 250 చదరపు గజాల నుంచి 1800 చదరపు గజాల వరకూ వున్న స్థలాలను, మాజీ సైనికులకూ, సాయుధ బలాలలో పనిచేస్తున్న సిబ్బందికీ. వారిపై ఆధారపడిన వారికీ విక్రయిస్తారు. డెహ్రాడూన్ రైల్వే స్టేషన్‌కు సుమారు 2 న్నర మైళ్ళ దూరంలో, డెహ్రాడూన్ నుంచి హరిద్వార్‌కు వెళ్ళే రోడ్డుమీద ఈ "కాలనీ" వుంది.

డెహ్రాడూన్‌లోని సైనిక కోఆపరేటివ్ హౌసింగ్ బోర్డింగ్ సొసైటి నుంచి దరఖాస్తుఫారాలను పొందవచ్చునని తెలుపబడుతున్నది.

## ఆంధ్ర-మద్రాసుల మధ్య తిరిగే ప్రయాణీకుల వాహనాలపై పన్ను రద్దు

మద్రాసు, డిసెం 8

ఆంధ్ర భూభాగంలో వుంటూ ఆంధ్ర-మద్రాసుల మధ్య తిరుగుతూండే ప్రయాణీకుల వాహనాల మీద 1-10-65వ తేదీ నుండి మద్రాసు, ప్రభుత్వం పన్ను విధించరు-30-9-65 వరకూ ఈ వాహనాల మీద మద్రాసు ప్రభుత్వానికి చెల్లించు మోటారు పన్నును మాత్రం ఆంధ్ర చెల్లించవలసి ఉంటుంది-

## నాగావిద్రోహ కేంద్రంపై మణిపూర్ సాయుధపోలీసులదాడి

ఇంఫాల్, డిసెం 8

పెంగోల్ పాల్ సబ్ డివిజన్‌లోని వారాయణ్ వద్దనున్న నాగావిద్రోహ కేంద్రం మీద మణిపూరు సాయుధ పోలీసులు దాడి చేశారు ఈ దాడిలో నాగాలకు విపరీత నష్టం కలిగినట్లు అధికార వర్గాల వల్ల తెలుస్తున్నది ఈ కేంద్రంలోని నాగా విద్రోహుల సంఖ్య వెయ్యి వరకూ ఉన్నట్లు. ఈ దాడి సందర్భంలో మణిపూర్ సాయుధ దళాలకు చెందిన ఒక లాన్సు నాయక్ కనుపించకుండా పోయినట్లు అధికార వర్గాల వల్ల తెలిసింది.

## నగరంలో నేడు

నేటి సాయంత్రం 6 గంటలకు శ్రీ బి. విశ్వనాథం (ఉస్మానియా విశ్వవిద్యాలయములో గణిత శాస్త్రంలో రీడర్) వారి ఆధ్యక్షతన శ్రీ లక్ష్మీ సంజీవరాయశర్మ శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో గణిత ప్రదర్శనం చేయుదురు. శ్రీ లక్ష్మీ సంజీవరాయశర్మగారు తేలిక గణితము, వేగ గణితము, కాలము-పని, కాలము - దూరము, విన్నములు, యుక్తిలెక్కలు, ఘనములు, వాల్లు సూత్రములు మున్నగునవి ఏవియైనను ఒక్క క్షణములో చెప్పగలరు.

## విశ్వవిద్యాలయాలపరిశోధన కు ఉపయోగపడే కొత్త నౌక

లండన్, డిసెంబరు 8

విశ్వవిద్యాలయ శాఖల ఆధ్వర్యాన జరిగే పరిశోధనలలో ఉపయోగించేందుకు లాయకీగా "సోజైసి" నౌకను రూపొందించుతున్నారు. వైట్ షిప్ అథారిటీ మంచి ఈ నౌకను నేషనల్ ఎన్విరన్‌మెంట్ రిసెర్చ్ కౌన్సిల్ సంతరించినది. ట్రాలర్‌గా యీ నౌకను నిర్మించినారు. దీని పొడవు 120 అడుగులు అధికాధిక వేగం 12 నాట్లు మూడు వారాల వరకూ సముద్రంలో ఉండగలదు- 18 మంది సిబ్బందికి, 7గురు శాస్త్ర వేత్తలకూ ఈ నౌకలో చోటుంటుంది- పరిశోధనాలయమూ, ఇతర సౌకర్యాలనూ ఏర్పాటు చేస్తారు-

(24వ ఆంధ్రనాటక కళాపరిషత్సవాల సందర్భంగా ప్రచురితం. అనువాదం శ్రీ లక్ష్మీకాంతమోహన్)

## షేకబ్దుల్లాపై నెలకు రు. 1500 ఖర్చు

లోకసభలో మంత్రివెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 8

షేకబ్దుల్లాకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. గోపాల్ వంటి డిటెన్యూలను విడుదలచూపడం గురించి ఈవేళ లోకసభలో ప్రశ్నలు వేయబడ్డాయి. రాజకీయ ఖైదీలపట్ల విడుదల దాక్షిణ్యముగా ప్రభుత్వం ప్రవర్తిస్తున్నందుకు శ్రీ రామసేవకయాదవ్ ఆక్షేపణ తెలుపగా హోంమంత్రి శ్రీ నందా జవాబిస్తూ ఆయాకేసుల ప్రత్యేక పరిస్థితుల్ని బట్టి ప్రత్యేకవిధానాలు అమలు జరుపబడుతాయన్నారు. జాతి ప్రయోజనాలదృష్ట్యా నిర్ణయాలు గైకొనబడుతాయని కూడా ఆయన తెలిపారు.

కాశ్మీర్ జైల్‌లో నిర్బంధంలో ఉన్న షేకబ్దుల్లాపై నెలకు రు. 1000 నుండి రు. 1500 దాకా వ్యయపరుపబడుతున్నట్లు మరో ప్రశ్నకు సమాధానమంత్రి శ్రీ జె. ఎల్. నెహ్రూ తెలియజరిచారు.


రేపే మ॥ 12-30 కు ప్రారంభం

సంగీత ప్రజ్ఞానిధి శంకర్ జైకిషన్‌చే కూర్చబడిన శ్రావ్యమైన సంగీత బాణీలతోనిండిన అసమానమైన సన్నివేశాలుగల చిత్రం

ఎన్. ఎన్. సిప్పీస్:

# * గుమ్నామ్ *

(ఈస్ట్‌మన్ కలర్) (వయోజనులకు మాత్రమే)

తా॥ నందా, మనోజ్, ప్రాణ్, హెలెన్, మదన్‌పురి, ధుమల్, తరుణ్‌బోస్, మన్‌మోహన్, హీరాలాల్, మహమూద్.

దర్శకత్వం: రాజా నవాతే
సంగీతం: శంకర్ జైకిషన్
పాటలు: శైలేంద్ర, హసరత్ జైపురి
ఫొటోగ్రాఫి: కె. హెచ్. కపాడియ

నౌరంగ్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

రోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

మరియు రీగల్-పారంగాబాద్ రమేష్-నిజామాబాద్

-విజయ రిలీజ్

రేపే మ॥ 12-30కు విడుదల

మామూలు ఆటలలో

ఉన్నత కుటుంబాలలో జరిగే నిజాయితీని చిత్రీకరించబడినది

# దిమిస్టరిస్ ఆఫ్ ప్యారిస్

(డ్యాలిస్కోప్) (ఈస్ట్‌మన్ కలర్)

తా॥ జీన్ మారిస్, డానిరాబిన్

ప్రభాత్- హైదరాబాద్

రేపు, శని, ఆదివారములు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30

THE SHOCKING TRUTH BEHIND HIGH SOCIETY'S LUSH LIFE!
THE MYSTERIES OF PARIS
Starring JEAN MARAIS DANY ROBIN
Directed by ANDRE HUNEBELLE
DYALISCOPE EASTMANCOLOR
A NORONHA PRIVATE LIMITED RELEASE

మీ మనోఫలకంలో నిలిచే మహత్తర గాథా చిత్రం

ఉత్తమ చిత్రాన్:

# * దోదిల్ *

నిర్మాణం: ఎన్. సి. సిప్పి
దర్శకత్వం: హృషీకేశ్ ముఖర్జీ
సంగీతం: హేమంత్‌కుమార్

తా॥ రాజశ్రీ, విశ్వజిత్, ప్రాణ్, మెహమూద్, ముంతాజ్.

ప్యాలెస్ (థియేటర్-మ్యాగ్నిఫిషెంట్) హైదరాబాద్

అంజలి (థియేటర్ డీలక్స్) సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు తీరందాజ్ గుల్బర్గా — పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ — నాజ్ పర్భని

UTTAM CHITRA'S DO DIL